
ధర్మించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 201 | ది. 15-10-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం....

అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు

స్పీడ్ ఆఫ్ డూయింట్ బిజినెస్ నినాదాన్ని ఆవిష్కరించేలా కొత్త పాలసీలు

● అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ● ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా 5 శాతం ఇన్సెన్టివ్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ● సచివాలయంలో ఇండస్ట్రియల్ డవల్మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష..వచ్చే క్యాబినెట్ ముందుకు కొత్త పాలసీలు

అమరావతి,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడుదారులను ఆకర్షించి.... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు ఉండాలని చంద్రబాబు అన్నారు. సచివాలయంలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్, ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై మరికొంత కసరత్తు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. మిగిలిన మూడు పాలసీలను వచ్చే క్యాబినెట్ ముందుకు తీసుకువచ్చేందుకు ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన పాలసీతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు ఆస్కారం ఏర్పడుతుందని సిఎం అన్నారు. దాదాపు 7-8 శాఖల్లో నూతన పాలసీలకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం....వీటి రూపకల్పనపై మూడు నెలలుగా కొత్త కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రాష్ట్రాల విధానాల ఆధారంగా అధికారులు పాలసీలు రూపొందించి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వీటిపై సిఎం లోతుగా చర్చించి సమీక్ష నిర్వహించారు. ప్రతి పాలసీ తయారీలో తన అనుభవాలు, ఆలోచనలు పంచుకున్నారు. ఈ సమీక్షలో అధికారులు ఆయా పాలసీలపై ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ అమల్లోకి వచ్చిన వెంటనే పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన వారికి అదనంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ప్రతిపాదించనట్లు తెలిపారు. కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్ మెంట్, డేట్ ఆఫ్ కమర్షియల్ ప్రొడక్షన్ ఇచ్చిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇచ్చేలా డ్రాఫ్ట్ పాలసీలో ప్రతిపాదనలు చేశారు. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే కంపెనీలకు అదనంగా 10 శాతం ప్రోత్సాహకం ఇచ్చేలా ఇండస్ట్రియల్ పాలసీ విధానాలను రూపొందించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ....దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా కంపెనీలకు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెన్టివ్ లు దక్కుతాయని...ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని సిఎం అభిప్రాయపడ్డారు. త్వరితగతిన ఉపాధి, ఉద్యోగాల కల్పనకు ఇలాంటి కీలక నిర్ణయాలు దోహదం చేస్తాయని....ఈ విషయంలో సాధ్యాసాధ్యాలను, విధివిధానాలను సమగ్రంగా స్టడీ చేసి.....నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒక కుటుంబం...ఒక పారిశ్రామిక వేత్త అనే కాన్సెప్ట్ తో ఎంఎస్ ఎంఈ పాలసీ ఉండాలని..అది కూటమి ప్రభుత్వ విధానమని సిఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. అదే విధంగా గత క్యాబినెట్ లో ప్రకటించినట్లు అమరావతిలో దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా పేరున రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. పారిశ్రామిక రంగ అభివృద్ధికి దోహదపడేలా ప్రత్యేక రతన్ టాటా హబ్ తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

పల్లె పండుగలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలి

కంకిపాడులో పల్లెపండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

● ప్రజలతో... ప్రజలచే... ప్రజల కోసం చేస్తున్న గొప్ప అభివృద్ధి పండుగ
● 30 వేల పనులు, రూ.4,500 కోట్ల నిధులతో ముందడుగు
● సంక్రాంతి నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళిక
● అన్ని శాఖల సమన్వయంతో పనులు జరగాలి
● అధికార యంత్రాంగం బాధ్యతగా మెలగాలి
● గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ మంత్రి ఎవరో కూడా తెలియని దౌర్భాగ్యం
● నిధుల మళ్లింపు ఎలా, ఎక్కడికి చేశారన్నది బ్రహ్మ పదార్థం అయిపోయింది
● ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవం రాష్ట్రానికి వరం
● మోదీ దిశానిర్దేశం, కేంద్ర సాయంతో రాష్ట్రాభివృద్ధికి ముందడుగు

కంకిపాడు/విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : 'రాజకీయాల్లో ప్రజల మన్ననలు పొందడం, వారి కోసం పాలకులతో పోరాడటం సులభమే కావొచ్చు. పరిపాలన చేతికొచ్చాక ప్రజల అభిమానం చూరగొనడం, వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని జాగ్రత్తగా ముందుకు నడిపించడంలోనే అసలైన నాయకత్వం దాగుంటుంది. గ్రామగ్రామాన నేటి నుంచి వారం రోజులుపాటు సాగే పల్లె పండుగ కార్యక్రమం ఇంత నిండుగా జరుగుతుంటే మదిలో ఆనందంగా ఉంది. ఎన్నికల ముందు కూటమి జట్టుగా ముందుకు వెళితేనే రాష్ట్రాభివృద్ధి పరుగులు తీస్తుందని నేను నమ్మి తీసుకున్న నిర్ణయం సరైందే అనిపిస్తోంద'ని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజల కోసం తీసుకునే ఏ నిర్ణయం అయినా వారి మధ్యనే జరగాలి.. వారితోనే జరగాలి.. వారి వల్లనే జరగాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఎలాంటి గుట్టుమట్లకు తావివ్వకుండా పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు పల్లెల్లో నిర్వహించబోయే 'పల్లె పండుగ' కార్యక్రమాన్ని కంకిపాడులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. కంకిపాడు, పునాదిపాడుల్లో చేయతల పెట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభల్లో 30 వేల పనులకు తీర్మానాలు చేశారు. ప్రజలంతా కలిసి తమ గ్రామాల్లో కావల్సిన అభివృద్ధి పనులను వారే తీర్మానించుకున్నారు. దీనిలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేదు. పూర్తిగా ప్రజలు తీసుకున్న అభివృద్ధి పనులకు నేటి నుంచి వారం రోజులపాటు శంకుస్థాపనలు జరగనున్నాయి. సంక్రాంతి నాటికి పనులు పూర్తి కావాలన్నదే లక్ష్యం. కీలకమైన పనులన్నీ ఇప్పటికే గుర్తించాం. దానికి కలెక్టర్లు పరిపాలన ఆమోదాలు ఇచ్చారు. దీంతో పనులన్నీ మొదలుకానున్నాయి. ప్రతి పనికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకునేలా సమాచార బోర్డులు ఏర్పాటు చేయనున్నాం. శంకుస్థాపన చేసిన దగ్గరే ఆయా పనుల పూర్తి వివరాలు దీనిలో ఉంటాయి. సామాన్యుడు సైతం సులభంగా పనులు, నిధులు, నాణ్యత తెలుసుకునేలా వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పూర్తి పారదర్శకతతో పనులు జరగాలన్నదే ప్రధాన లక్ష్యం. ప్రజలంతా ఈ పనుల్లో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతిసారీ గత ప్రభుత్వాన్ని విమర్శించాలని అనుకోను కానీ... గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం మాత్రం కళ్ల ముందు కదలాడుతూనే ఉంటుంది. గత ప్రభుత్వంలో జరిగిన విధానం ఎలా ఉంది.. ఇప్పుడు జరుగుతున్న కూటమి ప్రభుత్వ విధానాలను ఎంత పారదర్శకతతో ఉన్నాయో ప్రజలకు చెప్పాలని భావిస్తాను. గత ప్రభుత్వంలో ప్రజలకు కనీసం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎవరో కూడా తెలీని దౌర్భాగ్యం ఉండేది. అధికారులు, సిబ్బంది అనేది అసలు తెలీదు. ఇక గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో గ్రామ సభలు నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రజలు పనులు చేసేందుకు తీర్మానం కాదు కదా... పనులు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇచ్చినా పరిష్కరించిన దాఖలాలు లేవు. అసలు పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో కూడా తెలీదు. నేను ఈ శాఖ బాధ్యతలు తీసుకున్న తర్వాత అనేకసార్లు నిధుల మీద సమీక్షించినా గత ప్రభుత్వంలో నిధులు ఎలా, ఎటు వెళ్లాయనేది ఓ బ్రహ్మ పదార్థంలా కనిపించింది. కూటమి ప్రభుత్వంలో ప్రతి పని ప్రజలకు తెలియాలి. ప్రజలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయంతో గ్రామసభలను రికార్డు స్థాయిలో నిర్వహించాం. గ్రామాల్లో ప్రాధాన్యతలను బట్టి ఏం పనులు చేయాలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు చేసిన తీర్మానాలతోనే ఇప్పుడు పనులు మొదలుపెడుతున్నాం.

తెలంగాణ సినీ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుంది

● ఈ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలి ● తెలంగాణ భావోద్వేగాలను తన ఆట, పాట ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ ● తెలంగాణ మొత్తానికి ప్రతిరూపం గద్దర్ ● గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,అక్టోబరు 14 (వార్తాప్రభ) : తెలంగాణ సినీ పరిశ్రమను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ సినీ అవార్డుల కమిటీ మొదటి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సినీ పరిశ్రమ దేశంలోనే కాదు ప్రపంచములోనే శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు. సినీ పరిశ్రమకు ఏ సమస్యలు ఉన్నా వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి గారు మీ అందరితో చెప్పాలని కోరినట్టు వివరించారు. సినీ పరిశ్రమల అవార్డుల విషయానికొస్తే నంది అవార్డులు ఒక పండుగల నిర్వహించేవారు.. రాష్ట్ర విభజన తర్వాత ఎందుకో గత ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదు అన్నారు. తెలంగాణ అంటేనే సాంస్కృతిక జీవనం. తెలంగాణ అంటేనే ఆట, పాట.. ఇక్కడ బాధ వచ్చిన సంతోషం వచ్చినా పాట ద్వారానే వ్యక్త పరుస్తాము అని వివరించారు. తెలంగాణ సంస్కృతి చాలా గొప్పది... అందర్నీ అక్కున చేర్చుకొని, ప్రేమించే సంస్కృతి మన రాష్ట్రంలో ఉంటుంది అన్నారు. అసమానతలు, వైరుధ్యాల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నారు అని వివరించారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ సమాజాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు సమాయత్తం చేసి నడిపించిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని డిప్యూటీ సీఎం అన్నారు. గద్దర్ ఒక లెజెండ్, ఒక శతాబ్ద కాలంలో ఆయన లాంటి వ్యక్తి పుడతారని నేను అనుకోవడం లేదని, ప్రపంచంలోని అన్ని సమస్యలపై ఆయన ప్రజలను పాటలతో కదిలించాలని తెలిపారు. తెలంగాణ ఆట, పాటను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణలో ఏ గ్రామంలో చూసిన గద్దర్ లాగే పాడాలని ప్రయత్నిస్తుంటారు, ఆయనను అనుకరిస్తుంటారు తెలంగాణ మొత్తానికి గద్దర్ ప్రతిరూపమని తెలిపారు.

పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు పూర్తి

● ప్రభుత్వంపై నమ్మకంతో 90 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు ● కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించి కొత్త మద్యం పాలసీతో ముందుకొచ్చాం ● వ్యాపారం చేసుకునే వారికి స్వేచ్ఛనిచ్చేలా మద్యం పాలసీ అమలు చేస్తున్నం ● షాపుల నిర్వహణలో నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సు రద్దుకు వెనుకాడబోం ● జగన్ రెడ్డి నిర్వాకంతోనే రాష్ట్రంలో ప్రస్తుతం ఇసుక ఇక్కట్లు ● ఎన్జీటీ, సుప్రీంకోర్టు కేసుల గురించి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. ● అధికారంలో అడ్డగోలుగా వ్యవహరించిన జగన్ రెడ్డి ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటు ●మీడియాతో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : నూతన ఎక్సైజ్ పాలసీ 2024ని అత్యంత పారదర్శకంగా అమలు చేసిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు & ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కానూరులోని ఏపీఎండీసీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా పూర్తి పారదర్శకంగా పాలసీని అమలు చేసి చూపించాం. అత్యంత పకడ్బందీగా షాపుల కేటాయింపు జరిగింది. గత ప్రభుత్వం ప్రభుత్వ మద్యం దుకాణాల పేరుతో చేసిన దుర్మార్గాలకు, స్కామ్‌లకు నేటితో తెరదించాం. 3396 షాపులకు అక్టోబర్ 1 నుండి దరఖాస్తులు ఆహ్వానించగా 89,882 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆఫ్ లైన్, ఆన్ లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించాం. తద్వారా ప్రభుత్వానికి రూ.1797 కోట్ల ఆదాయం సమకూరింది. రాజకీయ ఒత్తిళ్లకు అవకాశం లేకుండా షాపుల్ని కేటాయించాం.

పారదర్శకంగా షాపుల కేటాయింపు.. గతంలో ఒక్కో షాపునకు సగటున 18 దరఖాస్తులు వస్తే.. ఇప్పుడు ఏకంగా 26.7 దరఖాస్తులు వచ్చాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఒక్కో షాపునకు వందకు పైగా దరఖాస్తులు కూడా వచ్చాయి. 2015-17లో 4380 షాపులకు 65,208 దరఖాస్తులు రాగా రూ.225 కోట్ల ఆదాయం వచ్చింది. 2017-19లో 4377 షాపులకు 76,329 దరఖాస్తులు రాగా రూ.422 కోట్ల ఆదాయం మాత్రమే సమకూరింది. కానీ ఇప్పుడు ఏకంగా 89,882 దరఖాస్తులు, రూ.1797 కోట్ల ఆదాయం రావడం సంతోషకరం. ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి ఈ దరఖాస్తులు నిదర్శనం. డ్రా నిర్వహణ కూడా ప్రశాంతంగా జరగడమే కాకుండా పారదర్శకంగా నిర్వహించాం. ఈ ప్రక్రియ మొత్తాన్ని ఇంత విజయవంతం చేసినందుకు కమిషనర్, సెక్రటరీ, ఎక్సైజ్ సిబ్బంది, సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు.

తప్పు చేస్తే ఏ ఒక్కరినీ క్షమించబోం.. తప్పు చేస్తే ఏ ఒక్కరినీ వదిలేది లేదు. నిబంధనలకు విరుద్ధంగా షాపులు నిర్వహించినా, మద్యం అమ్మకాలు జరిగినా కఠినమైన చర్యలుంటాయి. సిండికేట్ జరిగినట్లు ప్రస్తుతానికి ఎక్కడా ఎవరూ ఫిర్యాదు చేయలేదు. అలాంటి ఘటనలు జరిగినట్లు వెలుగులోకి వస్తే చర్యలుంటాయి. ప్రభుత్వంపై నమ్మకంతో మహిళలు, ఉద్యోగులు, యువత కూడా దరఖాస్తులు చేసుకున్నారు. గుడి, బడికి చుట్టు పక్కల ఎక్కడైనా 100 మీటర్లలోపు ఉండడానికి వీల్లేదు. అమేరకు కట్టుబడి ఉన్నాం. సెబ్ విలీనంతో ఎక్సైజ్ శాఖ కూడా బలోపేతమైంది. తద్వారా షాపులపై విజిలెన్స్ కూడా అంతే కఠినంగా ఉంటుంది. ఎంఆర్‌పీ ధరల ఉల్లంఘనలు, బెల్టు, కల్తీ మద్యం అమ్మకాలపై కఠినంగా చర్యలుంటాయని హెచ్చరిస్తున్నాం.

గతంలో తయారీ నుండి అమ్మకం వరకు ఒకరి చేతుల్లోనే.. గత పాలకులు ఎవరికీ వ్యాపారం చేసుకునే వీలు లేకుండా ఏకపక్షంగా షాపులన్నింటినీ హస్తగతం చేసుకున్నారు. మద్యం తయారీ నుండి అమ్మకం వరకు అన్ని వ్యవస్థల్నీ గుప్పిట్లో పెట్టుకుని మద్యం మాఫియాను నడిపించారు. ప్రభుత్వ ఆధీనంలో షాపుల్ని పెట్టుకుని ప్రజల ప్రాణాలు తీశారు. దరలు పెంచి పేదల జేబులు గుల్ల చేశారు. అలాంటి అరాచకాలకు అవకాశం లేకుండా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయాలు కూడా అభినందనీయం. నాణ్యమైన మద్యాన్ని అందించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. గత ఐదేళ్లు సగటున ఏటా రూ.25 వేల కోట్ల ఆదాయం ఉంది. ప్రస్తుతం 10శాతం పెరిగి ఏటా రూ.30 వేల కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం తెలంగాణ, కర్ణాటక లాంటి ప్రాంతాలకు మద్యం అక్రమ రవాణా జరగకుండా తగు చర్యలు తీసుకుంటాం. త్వరలోనే టెండర్ కమిటీ ఏర్పాటు చేసి కొత్త బ్రాండ్లకు అనుమతులు మంజూరు చేస్తాం. ఇప్పటికే నమోదైన బ్రాండ్లు షాపులు ప్రారంభం నుండే అందుబాటులో ఉంటాయి. గీత కార్మికులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇచ్చి వారికి కేటాయించిన షాపుల్ని భర్తీ చేస్తాం.

"సృజనా"త్మకమైన ఆలోచనలు రాజశేఖర్ అదేశాలు తో విజయవంతమైన దసరా ఉత్సవాలు..

● అధికారుల సమన్వయం ఫ్రెడ్లీ పోలీసింగ్ కె.ఎస్. రామారావు నిరంతర పర్యవేక్షణ

విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఇంద్రకీలాద్రిపై కొలువైఉన్న కనకదుర్గమ్మకు ప్రతి ఏటా నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది విజయవంతగా ముగిశాయి. శనివారం శాస్త్రోక్తం గా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమం వైభవం జరిగింది . ఉత్సవాలలో అమ్మవారి దర్శనం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించింది. గతంలో లోపించిన సమన్వయం...ఈ ఉత్సవాలలో కనిపించలేదు. శాఖల మధ్య సమన్వయమే ఈ ఉత్సవాల విజయవంతానికి ప్రధాన కారణమని చెప్పక తప్పదు .భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం కృతకృత్యులయ్యారు. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏడాది ఏదో ఒక ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తి, భక్తులకు కలిగిన అసౌకర్యాలను అధిగమించేందుకు ఈ ఏడాది దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన వినూత్న ఆలోచనలతో పోలీస్ కమిషనర్ ఆదేశాలను అధికారులు సమన్వయంతో అమలు చేసి ఉత్సవాలలో సేవలందించారు.వివిధ శాఖలకు చెందిన సిబ్బంది పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ నిరంతరం ఆయా శాఖల అధిపతులతో ప్రతి అంశంలోనూ ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడం ఈ ఉత్సవాలలో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం. ముఖ్యంగా భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు అంచనా వేసి జగన్మాతను దర్శించుకునేందుకు ఎంత సమయం పడుతుంది, క్యూ లైన్ లో ఎంతసేపు ఉంటారో... అనే ఖచ్చితమైన అంచనాతో అందుకు తగినట్లు వారికి గతంలో కంటే మిన్నగా వాటర్ బాటిల్స్, వేడి పాలు, మజ్జిగ వంటి ద్రవపదార్థాల పంపిణీ కోసం అవసరమైన చర్యలు తీసుకోవడంలో సఫలీకృతమయ్యారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అందించిన సేవా కార్యక్రమాలు సైతం ఒక క్రమ పద్ధతిలో అందించేందుకు సమయానుకూలంగా ఆయా స్వచ్ఛంద సేవకులకు సరైన సమయంలో అవసరమైన ఆదేశాలు అందించడంతో జగన్మాతను దర్శించుకునేందుకు వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తికరమైన దర్శన భాగ్యం పొందేలా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. ఇదే క్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఒక నిర్దేశిత సమయం కేటాయించి, వారి వారి దర్శన వేళల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రోటోకాల్ విభాగం జాగరూకతతో వ్యవహరించి సామాన్య భక్తులకు సత్వర దర్శనం లభించేలా ఒక ప్రత్యేకమైన కార్యాచరణను అమలు చేయడం కూడా ఈ ఉత్సవాలలో ఒక వినూత్నమైన చర్య. గతంలో వాహనాలతో నిండిపోయిన ఘాట్ రోడ్డు మొత్తం ఈసారి మాత్రం అనుమతి ఉన్న వాహనాల రాకపోకలకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖ

- 8లో

వార్తాప్రభ - పంచాంగం

15-10-2024 మంగళవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : త్రయోదశి రా.12.20 వరకు
నక్షత్రం : పూర్వాభాద్ర రా. 10.09 వరకు
వర్జ్యం : ఉ. 6.26 - 7.53 వరకు
దుర్ముహూర్తం : ప. 8.18 నుండి 9.05 వరకు
రా.10.35 - 11.22 వరకు
రాహుకాలం : ప.2.44 - 4.12 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం : 5.57 కి
సూర్యాస్తమయం : 5.40 కి

కానూరు లో వైభవోపేతంగా "పల్లె పండుగ" పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

మచిలీపట్నం,అక్టోబరు 14 (వార్తాప్రభ) : కానూరు గ్రామ పంచాయితీ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ గోపు సత్యనారాయణ , మండల పార్టీ అధ్యక్ష్యుడు కుంచె దుర్గా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి రావు అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రోడ్ నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగింది. సదరు కార్యక్రమం నేటి నుంచి 20 వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. రూ.,4,500 కోట్ల నిధులతో 30 వేలకు పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది ఇందులో సీసీ రోడ్స్ , బి.టి. రోడ్స్ , ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ , సీసీ డ్రైనేజీ లు మొదలగు పనులకు నిధులు కేటాయించడం జరిగింది . సదరు కార్యక్రమునకు మీనవల్లి నాగేశ్వర రావు, చేయ బోయిన సత్యనారాయణ , గోపునరేష్ , పీత రాము , దివి మహేష్ , గోపు వెంకట రమణ , ఈవన సత్యనారాయణ, దాసి విజయ్ కుమార్ , బొలిశెట్టి నాని, వంక కాశీ , కాకర్ల కాంతా రావు , కొక్కిలిగడ్డ ప్రభుదాస్ , సుబ్బారెడ్డి ,సిరివెళ్లా సాంబయ్య , వెంకటేశ్వర రెడ్డి , యుగంధర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

"సూరి భగవంతం"సేవలు మరువలేనివి - మంత్రి పార్థసారథి

ఆగిరిపల్లి, అక్టోబరు 14 (వార్తాప్రభ) : రక్షణ క్షిపణీ రంగంలో భారతదేశాన్ని నిలపడంలో డా. సూరి భగవంతం పాత్ర ఎంతో ప్రముఖమైనదని, అటువంటి వ్యక్తిఈ ప్రాంతం వారు కావడం మనకెంతో గర్వకారణమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.శ్రీ శోభనాద్రి లక్ష్మీ నరసింహ వేద శాస్త్ర పాఠశాల ఆవరణలో డిఆర్డిఓ పూర్వపు డైరెక్టర్ జనరల్ మరియు రక్షణ శాఖా మంత్రి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు సూరి భగవంతం 115వ జయంతి సందర్భంగా డా. సూరి భగవంతం కాంస్య విగ్రహాన్ని సోమవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డిఆర్డిఓ పూర్వపు చైర్మన్ డా. జి. సతీష్ రెడ్డిలతో కలిసి మంత్రి పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ దేశ రక్షణ శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచపటంలో భారత దేశం ప్రముఖ స్థానంలో నిలపడంతో భారత మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం, సూరి భగవంతం వంటి వారు వేసిన పునాదులేనన్నారు.130 కోట్ల మంది భారతీయులు భయం లేకుండా జీవిస్తున్నారంటే ఇటువంటి మహనీయులు దేశరక్షణ కు చేసిన కృషే కారణమన్నారు. అటువంటి వారి జీవితాలను ప్రతీ ఒక్కరూ స్మరించుకునేలా వారి జీవిత విశేషాలు తెలియజేసే విధంగా నూజివీడులో డా. సూరి భగవంతం స్మారక కేంద్రాన్ని పెద్దస్థాయిలో ఏర్పాటు చేస్తానని, ఈ కేంద్రంలో డా. సూరి భగవంతం జీవిత చరిత్ర, వారు రక్షణ శాస్త్ర సాంకేతిక రంగాలలో సాధించిన విజయాలు ప్రజలు తెలుసుకునేందుకు వీలుగా సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామన్నారు. వారి ఖ్యాతి నలుదిశల వ్యాపించేలా వ్యవహరిస్తామన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో విశిష్ట కృషి చేసిన వారిని గుర్తించి, ప్రతి సంవత్సరం ఎంపిక చేసి, డా. సూరి భగవంతం పేరుమీదుగా అవార్డు ప్రధానం చేసేందుకు ట్రస్ట్ నెలకొల్పాలన్నారు. ఇందుకోసం తన వంతుగా 5 లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తున్నామని మంత్రి తెలియజేసారు. దేశ రక్షణలో ప్రధానపాత్ర వహించే బాలిస్టిక్ లాంచింగ్ పాడ్ ను కృష్ణా జిల్లా నాగాయలంక సమీపంలో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని, ఇందుకు కృషి చేసిన డిఆర్డిఓ పూర్వపు చైర్మన్ జి. సతీష్ రెడ్డి ని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. శ్రీ శోభనాద్రి లక్ష్మీ నరసింహ వేద శాస్త్ర పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, పాఠశాల ప్రతినిధులు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, సూరి భగవంతం ఫౌండేషన్ ఫౌండర్ మరియు డైరెక్టర్ ఎస్. బి. రామ్, నేషనల్ బుక్ ట్రస్ట్ సభ్యులు జి. వల్లీశ్వర్, నూజివీడు ఆర్డీఓ వాణి , పంచాయతీ రాజ్ ఈ ఈ బాపురెడ్డి, వేద పాఠశాల కార్యవర్గ సభ్యులు సూరి శర్మ, సలాక రఘునాథ శర్మ, దోర్బల ప్రభాకర శర్మ, ప్రభృతులు పాల్గొన్నారు

పాల సంఘాలను సందర్శించిన చైర్మన్ చలసాని

పెడన,అక్టోబరు 14 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం పరిధిలోని శేరిదగ్గుమిల్లి విన్నకోట అంగలూరు పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాలను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ యూనియన్ పాడి రైతులకు అందించే ధర వ్యత్యాసం కళ్యాణమస్తు క్షీరభంధు ప్రతిభా ఆక్సిడెంట్ కేర్ ట్రస్ట్ పథకాల గురించి రైతులకు వివరించారు.పాడి పశువులకు అందించే పశు భీమా డీ వార్మింగ్ పశు దాణా కాల్షియం మినరల్ మిక్సర్ వాడటం వలన కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు తెలియజేశారు. యూనియన్ వారు అందించే సెమెన్ ద్వారా పుట్టిన దూడలు మాత్రమే భవిష్యత్ లో ఎక్కువ పాల చార గలిగిన పశువులు గా రైతులకి అధిక లాభాలు ఆర్జించగలవని తెలిపారు. ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు గుడ్లవల్లేరు పాల శీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘ అధ్యక్షులు బుబత్తిన కాశేశ్వరమ్మ సాయన హరిప్రసాద్ పాలపర్తి నరసింహ రావు సూపర్ వైజర్ గోరంట్ల గోపి రాజు సంఘ పాలక వర్గ సభ్యులు పాల ఉత్పత్తి దారులు పాల్గొన్నారు

ప్రజలకు అవసరమైన మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు వెళదాం డాక్టర్ చప్పిడి

● గ్రామస్థాయిలో అలయన్స్ సేవలు పెంచాలి వి ఎం.రావు

కాకినాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ప్రజలకు అవసరమైన మరిన్ని సేవలు చేయాలని,పేదవారికి అందుబాటులో సేవలు వినియోగించాలని చెప్పి అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.స్థానిక కాస్మోపాలిటన్ క్లబ్ నందు అలియన్స్ క్లబ్ ఆఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నూతన ఎల్ఎంఎఫ్ క్లబ్ గా అలయన్స్ క్లబ్ శ్రీ పద్మా రామ్ ప్రతిష్టాపన మహోత్సవానికి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు అలై వి.ఎం రావు జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమైంది అలై పెంకే శివకుమార్ అధ్యక్షునిగా లైన్ లో ఉండు తెల్లగా వీరభద్ర రావు కార్యదర్శిగా ను వరప్రసాద్ కోశాధికారిగాను ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ముఖ్య అతిథిగా గవర్నర్ వనం శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవిత కాలపు సభ్యత్వం కలిగిన సభ్యుల్ని చేర్పించడం నాకు చాలా ఆనందంగా ఉందని మరింత మందిని అంటే మన జిల్లా 106 నెంబర్ వరకు 106 మంది సభ్యుల్ని చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అంతర్జాతీయ పూర్వ అధ్యక్షులు ఎల్ఐవి రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కూడా మరిన్ని సేవలు విస్తరింప చేయాలని ఢిల్లీ ప్రధాన కార్యాలయంగా మన కార్యక్రమాలు జరుగుతున్నాయని భారతదేశంలో స్థాపించబడిన ఈ సంస్థ విదేశాలకు విస్తరిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు బాలచంద్రన్ ప్రకటించిన అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు, గ్రోత్ అచీవ్మెంట్ అవార్డులను గవర్నర్ శ్రీనివాస్ కు అందజేశారు. తదుపరి అర్ధ సంవత్సర అవార్డు ఫంక్షన్ గవర్నర్ శ్రీనివాస్ అధ్యక్షతన అలయ్ వి.ఎం.రావు ముఖ్యఅతిథిగా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఈ ఆరు నెలల నుంచి కష్టపడిన క్లబ్ సభ్యులకు వివిధ పదవుల్లో ఉన్నవారికి సర్వీస్ అవార్డులు ,అలాగే బెస్ట్ సపోర్టు అవార్డ్ ను గవర్నర్ అందర్నీ దుశ్శాలువాలతో వద్ద సత్కరించి ఈ అవార్డులను అందించడం జరిగింది. ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరు శిరీష,పూర్వ గవర్నర్ సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ ఏపీ సెక్రటరీ వరలక్ష్మి,ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కొయ్యానా కుమారి, పూర్వ గవర్నర్ ఆలై మునిరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమంలో అలయన్స్ 106జిల్లా ఉప గవర్నర్, కే వి వి. సత్యనారాయణ,జిల్లా 106 కార్యదర్శి కిరణ్ కుమార్ కోశాధికారి డాక్టర్ కృష్ణ ప్రసాద్, దిలీప్ కుమార్ సదనాని, రీజన్ చైర్ పర్సన్ అలై దుర్గా సుభద్ర స్వాతి హెల్పింగ్ అండ్ అధ్యక్షులు పెంకే గోవింద రాజులు కార్యదర్శి మద్ద వికాస్, జోన్ చైర్మన్ నాగేంద్ర సుందరి, గణేష్, ఎన్. శ్రీనివాస్ ఎం.వెంకటేష్, మణికుమార్ జోన్ చైర్మన్ రజనీ గౌరీ,వాణి శ్రీ ,చెక్క త్రినాథ్ , పుష్పలత తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ వనం శ్రీనివాసరావు విజయకుమారి పుణ్య దంపతులను పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు వి.ఎం.రావు లను ఘనంగా సత్కరించారు.

ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రక్రియ

అమలాపురం,అక్టోబరు 14 (వార్తాప్రభ) : జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ తెలిపారు.అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్లో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించి లక్కీ డ్రా ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో రెవెన్యూ, ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన లక్కీ డ్రా ప్రక్రియను జిల్లా కలెక్టరు ఆర్. మహేష్ కుమార్,జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు.రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి లక్కీ డ్రా ప్రక్రియను నిర్వహించారు.కౌంటర్ 1 వద్ద అమలాపురం, కొత్తపేట,ముమ్మిడివరం సర్కిల్ లకు సంబంధించి లక్కీ డ్రా లాటరీ ప్రక్రియ నిర్వహించగా, కౌంటర్-2 వద్ద రాజోలు, ఆలమూరు, రామచంద్రపురం సర్కిల్ లకు లక్కీ డ్రా ప్రక్రియను నిర్వహించారు. ప్రశాంతంగా నిర్వహించిన మద్యం దుకాణాల లక్కీ డ్రా ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. నూతన మద్యం షాపుల విధానం ప్రకారం 2024 - 26 సంవత్సరమునకు గాను జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రక్రియ దరఖాస్తుదారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయడం జరిగిందన్నారు.రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి రెండు కౌంటర్ల వద్ద వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫీ చిత్రీకరించినట్లు తెలిపారు.జిల్లాలోని 133 మద్యం దుకాణాలకు 4087 దరఖాస్తులు దాఖలు చేయగా,133 మద్యం షాపులకు లక్కీ డ్రా ద్వారా 133 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టరు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు,ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ ప్రసాద్,రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుల గణనకు జీవో జారీ పట్ల "భేరి" హర్షం

హైదరాబాద్, అక్టోబరు 14 (వార్తాప్రభ) : సమగ్ర కుల గణన జరపాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నామని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు.. రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి సమగ్ర కుల గణన జరపాలని జీవో జారీ చేసినందుకు "భేరి" కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ కులగణన చేపట్టాలని చేసిన ఇన్నేళ్ల మా పోరాటాలకు ఫలితం దక్కింది, మొత్తానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేయడానికి జీవో విడుదల చేయడం శుభ పరిణామం. ఈ పోరాటంలో మేము భాగం కావడం చాలా సంతోషంగా ఉందనీ భేరి తెలిపారు. సమగ్ర కుల గణన జరిగి అన్ని రంగాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లకు దామాషా పద్ధతిలో సీట్లు కేటాయించాలని అన్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కి కృతజ్ఞతలు తెలియజేశారు అన్ని బీసీ కుల సంఘాలు నాయకులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

మరిన్ని మెరుగైన సేవలు అందించాలి..

● న్యూరోస్టార్ హాస్పటల్ ప్రారంభంలో పలువురి పిలుపు.

కాకినాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : న్యూరో రంగంలో మరిన్ని మెరుగైన సేవలు అందించాలి అని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ శ్రీనివాస్ తో సహ ఇతర ప్రముఖులు పిలుపు ఇచ్చారు.ఆదివారం ఉదయం కాకినాడలో ప్రఖ్యాత న్యూరో హాస్పిటల్ అయిన లిన్యూరోస్టార్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ 100 బెడ్ల తో కూడిన రెండవ నూతన భవనాన్ని ఈ దసరా సందర్భంగా 13వ తారీఖు ఆదివారం వీరి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం.పీ ఉదయ్ , ఎమ్మెల్యే కొండబాబు, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు పంతం సందీప్, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ అశోక్ కుమార్ , మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి,డాక్టర్ కామేశ్వరరావు,డా.ప్రభోద్ కుమార్,డా.యు.సుధీర్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. మీడియాతో మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల మాట్లాడుతూ ,న్యూరోస్టార్ హాస్పిటల్ అన్ని రకాల వైద్య సేవలు 24/7 అందించడంలో ఎల్లప్పుడూ ముందుందని అని,గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నో రకాల బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు, ఎన్నో రకాల స్ట్రోక్ కేసులు, ముఖా దవడ సంబంధిత గాయాలు, అన్ని రకాల ఆర్తో సర్జరీలు, ప్లాస్టిక్ సర్జరీలు మరియు సాధారణ సర్జరీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అతి తక్కువ ఖర్చులోనే అత్యాధునిక సేవలు అందించడంలో న్యూరోస్టార్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రజల ఆశీర్వాదంతో మరొక నూతన భవనం ఏర్పాటు చేసి అందులో 100 బెడ్లు ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అధునాతన వైద్యం అందించాలనే ఉద్దేశంతో అత్యాధునిక పరికరాలు (లేటెస్ట్ ఎక్విప్మెంట్స్) ఏర్పాటు చేసి ఆరు ఆపరేషన్ థియేటర్స్, 40 ఐసియు బెడ్స్, సిటి స్కాన్ లాంటి అడ్వాన్స్ ఎక్విప్మెంట్స్ పొందిపరిచి అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించడానికి న్యూరో స్టార్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

సమాచార హక్కు చట్టానికి 19ఏళ్ళు త్వరలో చట్టం అమలుపై అవగాహన

కాకినాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న ఈ చట్టం అమలులోకి వచ్చిందని నేటికి 19 సంవత్సరాలు పూర్తయింది సమాచార హక్కు చట్టం సభ్యులు గేదెల శ్రీనివాస్ తెలిపారు.ఈ చట్టం అమలులోకి తేవడానికి కీలకపాత్ర వహించిన వారిలో ముఖ్య ప్రముఖులు అరుణ్ రాయ్, శంకర్ సింగ్, నిఖిల్ రావు, అన్నా హజారే ఈ చట్టం తేవడానికి కీలకపాత్ర వహించారని అన్నారు. వారితో పాటు ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడీ ,ఐఎఎస్ అధికారి డా. జయప్రకాష్ నారాయణ ఈ చట్టం ప్రజలకు తెలియజేయడంలో కీలకపాత్ర వహించారు.నేటికీ 19 సంవత్సరాలు పూర్తయిందనీ అయినా ఈ చట్టం,సిటిజెన్ చార్టర్ ప్రజలకు ప్రభుత్వ అధికారులు విధుల్లో ఉపయోగించుకోవడానికి, ప్రభుత్వ విధుల్లో సక్రమంగా అమలు జరగపోవడానికి ఈ చట్టంలోని సెక్షన్ 4(1)(బి)17 అంశాలు ప్రభుత్వాధికారుల విధులు, వారి జీవిత భత్యాలతో సహా పొందుపరిచి, మూమెంట్ రిజిస్టర్ ప్రతి గ్రామం ,మండలం ,జిల్లా, రాష్ట్ర కార్యాలయంలో కూడా ప్రజలకు అందుబాటులో అమలు జరుగుతుందో లేదో నేటికీ ప్రజలు వివిధ కార్యాలయాలు వెళ్లినప్పుడు ఈ చట్టంలో పొందుపరిచిన అంశాలు అధికారుల విధులు నిర్వహణ ఆ కార్యాలయంలో పొందుపరచాలని తెలుపుతూ త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో ప్రభుత్వ అనుమతి పొంది తనిఖీ చేయడం,సూచనలు ఇవ్వడం జరుగుతుందని గేదెల శ్రీనివాస్ తెలిపారు.

భారీగా పల్లె పండుగ కార్యక్రమం

విస్సన్నపేట,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో ఐదు కోట్ల రూపాయలు నిధులతో తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులకు హెచ్ఐవి బాధితులకు తల సేమియా వ్యాధిగ్రస్తులకు పక్షవాత పీడుతులకు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందరికీ చంద్రన్న సువర్ణపాలనలో పెంచిన పింఛన్ ఇంటింటికి అందిస్తున్నామన్నారు. దీపావళి నుండి గ్యాస్ బండ్ల హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన జరిగిన ఈ శంకుస్థాపనల ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు(బద్దే) మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మట్ట వేణుగోపాలరావు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య), నరసాపురం మారెమండ గ్రామ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర తెల్లదేవరపల్లి గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి నరసాపురం గ్రామ సర్పంచ్ నాగమణి వేమిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పంతంగి విజయకుమారి రమేష్ దంపతులు, తాతకుంట్ల సర్పంచ్ పి వెంకటేశ్వరరావు ,జిల్లా నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు, రాయల సుబ్బారావు, నాదెండ్ల నాగమణి తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు ఎంపీడీవో చిన్న రాట్నాలు ఏపీవో అనురాధ కే రాజా రాయల రాజా కొర్లమండ టిడిపి నాయకులు ఎన్ శ్రీనివాసరావు, వీరమాచినేని కృష్ణ ప్రసాద్ మాచిన అరవింద్ ధమాలపాటి సాంబశివరావు శ్రీనివాస్ రెడ్డి మురుగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ఆధార్ సేవలు అందరిని ద్రాక్షేనా?

విస్సన్నపేట,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో గత ప్రభుత్వంలో అందరికీ అందుబాటులోకి రావాలని సచివాలయాల పరిధిలో ఆధార్ సెంటర్ లను స్వల్ప ధరలకు అందుబాటులోకి తేవటం జరిగింది. విస్సన్నపేట సచివాలయం 4,తాత కుంట్ల, నరసాపురం పుట్రెల గ్రామాలలో ఆధార్ సేవలు అందుబాటులోకి రావడం జరిగింది. సాంకేతికత లోపంతో తాతకుంట్ల విస్సన్నపేట సెంటర్ లు సేవలు నిలిచిపోగా పుట్రెల ఆధార్ సేవలను చంద్రుపట్ల సచివాలయం ద్వారా అందించేందుకు శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరిగింది. కానీ రిజిస్ట్రేషన్ లోపం వలన ఆధార్ సేవ లు సుదీర్ఘకాలంగా పునరావతం కాలేదు. జిల్లా అధికారులు సమాచారం అడగగా ఉద్యోగుల బదిలీల ప్రక్రియ జరుగుతున్నందున ఆలస్యం అవుతున్నట్లు తెలియజేయడం జరిగింది. ఈ విషయమై ఏపీ బీజేపీ సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు మాట్లాడుతూ పదవ తరగతి చదవని వారు డేట్ అఫ్ బర్త్ మార్పులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గత ప్రభుత్వంలో ఇచ్చిన కంప్యూటర్లు నాసిరకం కావడంతో స్లోగా పనిచేస్తున్నాయని మన్నిక కలిగిన కంప్యూటర్లను అందించాలని ఆధార్ సేవలు యుద్ధ ప్రాతిపదికన అందించేందుకు డేట్ అఫ్ బర్త్ మార్పులలోను అధికారులు ప్రత్యామ్నాయం చూపాలని విజ్ఞప్తి చేశారు.

అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల కేటాయింపు

● 113 దుకాణాలకు దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తయిన లాటరీ ప్రక్రియ ● జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 113 ప్రైవేటు మద్యం దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించే ప్రక్రియను అత్యంత పారదర్శకంగా చేపట్టి, విజయవంతంగా పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ, గురునానక్ కాలనీ ఎన్ఏసీ కళ్యాణమండపంలో నూతన మద్యం విధానానికి (2024-26) సంబంధించి లాటరీ ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ జరిగింది. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 113 మద్యం షాపులకు 5,825 మంది దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, పటిష్ట ప్రణాళికతో జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా ఆధ్వర్యంలో లాటరీ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గెజిట్ సీరియల్ నంబరు ప్రకారం లాటరీ ద్వారా దరఖాస్తుదారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా దుకాణాలను కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డివ్యూటీ కమిషనర్ టి.శ్రీనివాస్, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు ఒక బృందంగా, జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిస్టిలరీస్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి.స్వాతి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్వీ రామశివ మరో బృందంగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు వివరించారు. రెండు హాళ్లలో వీడియోగ్రఫీ, సీసీ టీవీ కెమెరాల నిఘా మధ్య షాపుల వారీగా లాటరీ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్, ట్రాఫిక్‌తో పాటు వివిధ శాఖల సమన్వయంతో ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ సృజన వివరించారు.

బతుకమ్మ ఊరేగింపులో ఆర్యవైశ్య అడపడుచులు

విస్సన్నపేట,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక మండల కేంద్రంలో కేఎంఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుండి బతుకమ్మ ఊరేగింపును ఆర్యవైశ్య సామాజిక వర్గాలు ఆడపడుచులు నిర్వహించారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో విశేష ప్రాచుర్యం పొందిన బతుకమ్మ పండుగ ఆస్వయుగ శుద్ధ పాడ్యమి నుండి మహర్నవమి వరకు తొమ్మిది రోజులు ఈ పండగ జరుగుతుంది అని వాసవి మాత ముద్దుబిడ్డలు తెలియజేశారు. మొదటి ఎనిమిది రోజులు పెళ్లికాని పిల్లలు ఆడుకుంటారని దీనిని బోడెమ్మ అంటారని 9వ రోజు చద్దుల బతకమ్మ అంటారని ఈ పండగ ఆశ్వయుజ మాసం మాసంలో రావటం వలన వర్షరుతువులో నిండిన నీటితో చెరువులు తొనిగిసలాడుతూ ఉంటా

జన్మదిన సందర్భంగా కె.సి.ఆర్. ఆశీర్వాదం తీసుకున్న రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ):భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ తన జన్మదినం సందర్భంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.పార్టీ కార్యక్రమాలు చాలా బాగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.రవీందర్ యాదవ్ కు బర్త్ డే విషెస్ తెలిపి,శాలువాతో కేసీఆర్ సన్మానించారు.రవీందర్ యాదవ్ కు మంచి భవిష్యత్ ఉందని,తెలంగాణ ఉద్యమంలో పోరాడిన విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు.పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న తీరును, శేరిలింగంపల్లిలోని పార్టీ వివరాలను కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు.సేవా కార్యక్రమాల్లో ముందు ఉండటంపై కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించినట్లుగా రవీందర్ యాదవ్ తెలిపారు.కష్టపడి పని చేసే వారికి పార్టీలో సరైన గుర్తింపు లభిస్తుందని కేసీఆర్ వెల్లడించారన్నారు.ప్రతి ఏడాది లాగే తమ అధినేత కేసీఆర్ ను కలిసి,తన జన్మదినంను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.శేరిలింగంలపల్లిలో ఎంత మంది నేతలు పార్టీని వీడిన వచ్చిన నష్టమేమి లేదని రవీందర్ యాదవ్ అన్నారు. అధినేత కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో పార్టీని గెలిపిస్తామని,ప్రజల తరుపున పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయనున్నట్లు రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

బిజెపి సభ్యత్వంలో శేరిలింగంపల్లి నెంబర్ 1 గా నిలవాలి-ఎంపీ రఘునందన్ రావు

శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడ హనుమాన్ దేవాలయం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు అధికంగా సభ్యత నమోదు చేయించి శేరిలింగంపల్లి నియోజకవర్గం ను పార్టీ సభ్యత్వం లో నెంబర్ వన్ గా నిలపాలి అని కోరారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాల్సిన భాద్యత మీ అందరి పై ఉందన్నారు .తెలంగాణలో వ్యక్తుల కోసం కాకుండా, స్వచ్ఛమైన,నీతివంతమైన పాలన సాగాలంటే,బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు ప్రపంచ చిత్రపటం మీద భారతదేశ ఔన్నత్యాన్ని సగౌర్వంగా నిలబెట్టిన బిడ్డ నరేంద్రమోదీ అన్ని అన్నారు.సభ్యత్వ నమోదుకు తక్కువ రోజులు ఉన్నందున వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి లోనీ నాయకులు రాష్ట్ర,జిల్లా,బూత్ కమిటీ ఇంచార్జిలు,బూత్ కమిటీ అధ్యక్షులు,శక్తి కేంద్రల ఇంచార్జిలు,డివిజన్ నాయకులు ,బీజేవైఎం,యువ మోర్చా నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో శాంతి పావురాలను ఎగురవేసిన కే.యం.ప్రతాప్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, విజయదశమి సందర్భంగా, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన టువంటి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు, ఆ తదుపరి శ్రీ రావణ దహన కాండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ హాజరయ్యారు. ఉత్సవ కార్యక్రమంలో భాగంగా: శాంతికి జీవనంగా తెల్ల పావురాలను ఎగరవేశారు, ఓం జెండా ఆవిష్కరణ,జమ్మి చెట్టు పూజ, బాణాసంచా అనంతరం శ్రీ రావణ దహన కార్యక్రమాన్ని కే.యం. ప్రతాప్ చేతుల మీదుగా గావించారు. అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి దర్శనం, ఆ తదుపరి అలై బలై. ఈ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలను తెలియజేశారు. శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు. కుత్బుల్లాపూర్ గ్రామంలో, చుట్టుప్రక్కల కాలనీలలో,బస్తీలలో ప్రైవేట్ వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్లు డాక్టర్ రామచందర్, డాక్టర్ సురేష్, డాక్టర్ స్వాతి రెడ్డి, డాక్టర్ విశాల్, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ విజయ్ ప్రేమ్, ఫార్మసిస్ట్ వెంకటరెడ్డి, ప్రైవేట్ విద్యా సంస్థలను నెలకొల్పి నాణ్యమైన విద్యను అందిస్తున్న స్కూల్ కరెస్పాండెంట్లను వారి యొక్క సేవలను గుర్తిస్తూ జగత్ గౌడ్, మంథని పద్మ, చింతల మానస్ యాదవ్ లను శాలువా మెమెంటో తో సత్కరించారు. అలాగే కుత్బుల్లాపూర్ గ్రామ పెద్దలను,చుట్టుపక్కల కాలనీలా,బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఠాకూర్ రాజేందర్ సింగ్,చెరుకుపల్లి శివారెడ్డి, ఉల్ఫీ సత్తయ్య,గొరిగే సత్తయ్య,వడ్ల శ్రీరాములు,కృష్ణ, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో "సింగరేణి" ట్రెండ్ సెట్టర్!!

- యువతి యువకులకు హైదరాబాదులో జిఎంఆర్ సంస్థ ఉచిత శిక్షణ
- శిక్షణ కాలంలో స్కిల్స్ డెవలప్ చేసుకుని జాబ్ అపార్చునిటీస్ పొందాలి
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో "సింగరేణి" ట్రెండ్ సెట్టర్ అని కొనియాడారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ మేరకు సోమవారం గోదావరిఖని వీటిసి కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యువతకు శిక్షణ ఉపాధి కల్పన అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... యువతి యువకులకు జిఎంఆర్ సంస్థ, వరలక్ష్మి ఫౌండేషన్

ఆధ్వర్యంలో హైదరాబాదులో వివిధ విభాగాలలో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ, వసతి, భోజన ఏర్పాట్లు అందిస్తుండడం సంతోషకరమైన విషయమని అన్నారు. శిక్షణ కాలంలో స్కిల్స్ డెవలప్ చేసుకుని జాబ్ అపార్చునిటీస్ పొందాలి అని తెలిపారు. స్థానికులకే ఉద్యోగ అవకాశం అనే ఆలోచనలో భాగంగా సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతిలో 250 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగినది అని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష, రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, స్థానిక కార్పొరేటర్ తేజస్వినితో కలిసి పచ్చ జెండా ఊపి శిక్షణ కోసం తరలి వెళ్తున్న యువతీ యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు సింగరేణి అధికారులు శిక్షణకు తరలి వెళ్తున్న యువతి యువకులు, పోషకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తటవర్తి గురుకులం అవధానార్చన

ఆకట్టుకున్న పదమూడేళ్ళ వింజమూరి సంకీర్త్ అష్టావధానం

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14 (వార్తాప్రభ) : ఆస్ట్రేలియా కు చెందిన తటవర్తి గురుకులం గురువు " అవధానార్చన భారతి "బ్రహ్మశ్రీ తటవర్తి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి" ఆధ్వర్యంలో చి. వింజమూరి సంకీర్త్ ప్రథమ అష్టావధానం, శనివారం విజయదశమి రోజున జూమ్ వేదికగా జరిగింది. నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలోని శ్రీ శివ - ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం నుండి పాల్గొన్న ఈ అవధానం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంట కు ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు అంతర్జాల వేదికగా కొనసాగింది. హైదరాబాద్ అమీర్‌పేట లో ఉంటూ ఎనిమిదవ తరగతి చదువుతున్న పదమూడేళ్ళ చి. సంకీర్త్ అవధానానికి సంకీర్త్ పద్యగురువు, ఆస్ట్రేలియా లోని తటవర్తి గురుకులం గురువు, అవధాని తటవర్తి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి సంచాలకులుగా వ్యవహరించారు. అవధానం లో "భీముడు జంపె రావణుని భీకర లీల మహేగ్ర తేజుడై" అని బృందావనం రమణ కుమార్ ఇచ్చిన సమస్యకు బాలావధాని "క్షేమము గూర్చగా ధరకి శ్రీయుత రూపము నెత్తె భూతలిన్ ధామముగాను వెల్గు వరదాయకుడై రణధీరయోగియైస్వామిగ లోక రక్షణ కు సంతసమొంద రణాన రాముడే భీముడు జంపె రావణుని భీకర లీల మహేగ్ర తేజుడైఅని చక్కగా పూరించారు బాలావధాని సంకీర్త్. డా. సురేశ్ బాబు దత్తపది అంశంలో "కరి వరి మరి తరి" పదాలు ఇచ్చి అమ్మవారిని వర్ణించమని అడగగా "దేవి శ్రీకరి శాంకరి దివ్యవాణినీదు సేవను తరియించి విత్యముగను లోకమును గావ రిపులను రూపుమాపి కావుమమ్మ ధరన్ మరి కరుణ జూపి అంటూ పూరించాడు. కృష్ణవంశీ పాలకొల్లు వర్ణన అంశంలో ఉయ్యాల సేవ వర్ణన అడుగగా "వెంకటాచలమని వేంకటేశుని గొల్చి , ఊయలూపుచుండ హాయిగాను, భక్తులకు వరముగ భవ్య స్వరూపమై, వెలసినట్టి దేవ వినయ నుతులు" అంటూ చక్కగా వర్ణించారు. అష్టావధాని డా. బోరెల్లి హర్ష నిషిద్ధాక్షరి అంశం సరస్వతీ వర్ణన చక్కగా సాగింది, శ్రీశాబ్ధీ వాగ్భావా, ఈశమణి నీల వేద్యవే కవి నవధీ, శ్రీశారద నినుగొల్తును, దేశమ్మున విద్యనొసగి దీవెనలిడుమా అంటూ నిషిద్ధాలను అధికమించి ఎంతో అనుభవమున్న అవధానిగా చక్కని పద్యాన్ని పూరించి అందరి అభినందనలు చూరగొన్నాడు. న్యస్తాక్షరి లో డా. వేంకట సీతారామ దీక్షితులు ఒకటవ పాదంలో మొదటి అక్షరం శ, 2వ పాదంలో 2వ అక్షరం మ, 3వ పాదంలో 11వ అక్షరం సా, 4వ పాదంలో 19వ అక్షరం పా వచ్చే విధంగా దుర్గాపూజ ను వర్ణించమని అడుగగా "శమియగు నీ స్వరూపము సుశక్తినొసంగగ దివ్య మాతవై గమనము దెల్పుచున్ సుమతి కామితదాయిని సింహవాహిని సమత వహించుదేవతగ సారమునిచ్చుచు మమ్ముగావవే మమతయె పొంగగా ధరణు మానితమూర్తి ముదంబు పొడెనే అంటూ పూరించాడమే కాకుండా ధారతో కూడిన ధారణ చేసి అందరి మనసులను ఆకట్టుకున్నాడు. వీటితో పాటు పాలూరి వెంకటరాజు అడిగిన ఆశువు, కుమారి ఆరేటి నిత్యశ్రీ, చి. ముక్తేశ్వర్ ఆరేటి లు ఇచ్చిన చిత్రాలకు పద్యం చెప్పడంతో పాటు మధ్యమధ్యలో అవధాని ఏకాగ్రతకు భంగం కలిగించేలా డా. రాయవరం రఘునందన్ అప్రస్తుత ప్రసంగం లో పలు ప్రశ్నలు సంధించారు. ఈ సందర్భంగా జూమ్ ద్వారా శతావధాని ఆముదాల మురళి, నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్, సురేంద్ర నాథ్, ఉషా శ్రీధర్ (యు. ఎస్.) వడుగురు మూర్తి ప్రభృతులు పాల్గొని అవధాని కి అభినందన పూర్వక ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో వింజమూరి సంకీర్త్ తాతయ్య నానమ్మ లు వింజమూరి నర్సింహమూర్తి, హేమలత, తల్లిదండ్రులు తేజు, భార్గవ్ లతో పాటు కుటుంబ సభ్యులు వింజమూరి రామన్న, కృష్ణమూర్తి, నాగన్న, కిరణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

నేటి పోటీ ప్రపంచంలో స్కిల్స్ చాలా అవసరం!!

- మల్టీ నేషనల్ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ
- జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో రెండు నెలల పాటు ఉచిత వసతి, శిక్షణ సదుపాయాలు
- సమాజ సేవలో ముందు వరుసలో సింగరేణి సంస్థ
- సింగరేణి రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్

పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)నేటి పోటీ ప్రపంచంలో స్కిల్స్ చాలా అవసరం అని అన్నారు సింగరేణి రామగుండం రీజియన్ వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు సోమవారం గోదావరిఖని వీటిసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన యువతకు ఉపాధి శిక్షణ అనే కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.....మల్టీ నేషనల్ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ అందించడానికి జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో రెండు నెలల పాటు ఉచిత వసతి, శిక్షణ సదుపాయాలు కల్పించేందుకు విశిష్ట కృషి చేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ డైరెక్టర్ బలరాం నాయక్ సేవలను కొనియాడారు. సమాజ సేవలో ముందు వరుసలో సింగరేణి సంస్థ నిలవడం శుభ సూచకమని అన్నారు. డిగ్రీ పట్టాలు చేతిలో ఉన్నప్పటికీ సరియైన స్కిల్స్ లేక అల్లాడుతున్న నిరుద్యోగ యువతకు జిఎంఆర్ సంస్థ ద్వారా 8 విభాగాలలో ఉచిత శిక్షణ అందించి కంపెనీ స్వయంగా ఉద్యోగ అవకాశాలను కల్పించే బృహత్తర కార్యక్రమానికి సింగరేణి సంస్థ ఆర్జీవన్ ఏరియా వేదిక కావడం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి, ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, ఏఐటీయూసీ సెక్రెటరీ, సేవా సమితి అధ్యక్షురాలు, 11వ డివిజన్ కార్పోరేటర్, సింగరేణి ఉన్నత అధికారులు, నిరుద్యోగ యువతీ యువత, వారి తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, లీడర్లు పాల్గొన్నారు.

చేనేత చేతి వృత్తులను కాపాడుకోవాలి

-పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్

ఆసిఫాబాద్, అక్టోబర్ 14 (వార్తాప్రభ) : కాగజ్ నగర్ పట్టణం చేనేత,చేతివృత్తులను, కళాకారులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు.సోమవారంకాగజ్ నగర్ పట్టణం లోని పద్మశాలి భవన్లో పద్మశాలీలు దసరా పండుగ సందర్భంగా అలయ్ భలయ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్,సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగాఎంపీ మాట్లాడుతూ చేనేత చేతివృత్తులను అందరూ కాపాడు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని ఆదర్శ్ నగర్ లో పద్మశాలి సంఘ భవనం దాదాపుగా పూర్తి కావచ్చిందని అన్నారు. చేనేత కళాకారులను మనం ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,వారికి ఎల్లవేళలా అండదండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇటీవలే వెలువడిన డిఎస్సీ ఉపాధ్యాయ ఫలితాలలో ఉద్యోగం సాధించిన 16 మంది పద్మశాలి బిడ్డలను ఎంపీ,ఎమ్మెల్యే శాలువలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్,కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కుడిక్యాల రాజమౌళి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సామల రాజన్న,భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, భాజపా పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల కనకయ్య,గడదాసు మల్లయ్య,పద్మశాలి సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

దుర్గామాత ఊరేగింపులో కార్పొరేటర్ "రాగం" ప్రత్యేక పూజలు

శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, తారనగర్,ఆదర్శ్ నగర్ మరియు వివిధ కాలనీలలో నిర్వహించిన దుర్గామాత ఊరేగింపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధీగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మియాపూర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఊరేగింపు లో హాజరయ్యారు.ఈ సందర్భంగా నృత్యాలు, మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు.కార్పొరేటర్ డీజే స్టెప్పులు వేసి యువతలో ఉత్సాహం నింపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి డివిజన్ లో వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన,దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సిసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్,మాజీ కౌన్సిలర్ సోమదాస్,సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్,కృష్ణ రెడ్డి,వార్డ్ మెంబర్ కవిత గోపాల కృష్ణ, ఆయా దుర్గా మాత కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం

-ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్. ఓ. సి. అందజేసిన ఏం.ఎల్. ఏ

శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ):కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ విలేజ్ కి చెందిన శివ శంకర్ రెడ్డి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా (సిఎంఆర్ఎఫ్-ఎల్ఓసి) ద్వారా మంజూరైన 5,00,000 /- ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్-ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి అయినవి అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా,ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి,చంద్రమోహన్ సాగర్,కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవి నవరాత్రులలో పూజలు అందుకున్న వెండి నాణ్యం వేలంపాట

రు.2,23,000 కు చేజిక్కించుకున్న బండారు శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు

-శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్

పరిధిలో గల మియాపూర్ గ్రామం లో మియాపూర్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి నవరాత్రులలో ఉత్సవాలు భాగంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వెండి నాణ్యాన్ని వేలంపాటలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారు శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు 2,23,000 రూపాయలకు దక్కించుకున్నారు.లక్కీ డ్రాలో వెండి నాణెం ను గోల్కొండ రామకృష్ణ పొందారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సబ్యులు,మియాపూర్ యూత్ అసోసియేషన్ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్

ఆదిలాబాద్ అక్టోబర్ 14 (నేటి మన దేశమ్ ప్రతినిధి.ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను తస్కరమే పరిష్కరిమయేయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల,ఆర్జీలను ఆమె స్వీకరించారు.

ఎడిటోరియల్

రాపాక సైకిలెక్కబోతున్నారా ?

రాపాక వర ప్రసాదరావు కేరాఫ్ రాజోలు. ఈ పేరు మారుమోగింది అచ్చంగా 2019 ఎన్నికల ఫలితాల తరువాతనే. ఎందుకంటే జనసేన నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే ఆయన. ఆనాడు అధినేత పవన్ రెండు సీట్లలో ఓడిపోతే రాపాక మాత్రమే జనసేన నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టారు.అయితే రాపాక రూపంలో జనసేనకు దక్కిన ఆనందం తొందరలోనే ఆవిరి అయిపోయింది. ఆయన అధికార వైసీపీ కూటమికి దగ్గర కావడంతో పాటు గెలుపు తన ఘనతే అన్నట్లుగా ఫీల్ అయ్యారని చెప్పుకునేవారు. ఇక వైసీపీ అధికార ఎమ్మెల్యేగా కూడా ఆయన చలామణీ అయ్యారు.ఈ క్రమంలో వైసీపీ కూడా ఆయనను ప్రోత్సహించింది. ఒకరి అవసరాలు మరొకరు తీర్చుకున్నట్లుగా రాజోలు రాజకీయం సాగింది. తీరా ఎన్నికలు దగ్గరకు వచ్చేసరికి రాజోలు టికెట్ ని మాజీ మంత్రి టీడీపీ నుంచి వచ్చిన గొల్లపల్లి సూర్యారావుకు ఇచ్చేశారు అమలాపురం నుంచి ఎంపీగా రాపాకను పోటీ చేయించారు.ఆయన దీని మీద హర్ట్ అయ్యారని అప్పట్లో అనుకున్నారు. ఆ హర్ట్ ఇప్పటికి ఇలా బ్రేక్ అయి బయటకు వచ్చింది వైసీపీకి రాజీనామా అంటూ రాపాక రాగం అందుకున్నారు. వైసీపీలో తాము ఇమడలేకపోతున్నాను అన్నారు. తన ప్లేస్ లోకి సూర్యారావుని తెచ్చారని ఈ రోజుకు కూడా రాజోలు ఇంచార్జి ఆయనే అని కూడా ఆయన చెప్పారు.తాను పార్టీకి ప్రాణం పెట్టి పనిచేస్తే పార్టీ తనను పక్కన పెట్టి తీరని అన్యాయమే చేసింది అని అన్నారు. మొత్తానికి పార్టీని వీడుతున్నట్లుగా చల్లని కబురు అయితే చెప్పారు. తాను చేరే పార్టీ పేరు ఆయన రివీల్ చేయలేదు కానీ త్వరలోనే మరో పార్టీలో కనిపిస్తాను అని హింట్ ఇచ్చారు. రాజోలు లో సూర్యారావు వైసీపీలోకి వచ్చారు. ఆయన టీడీపీ నుంచి అలా షిఫ్ట్ అయ్యారు. ఇక ఇపుడు రాపాకను ఉన్న ఆప్షన్ టీడీపీయే అంటున్నారుఆయన ఎటూ జనసేనలోకి పోలేరు. ఏకంగా అధినేత పవన్ కళ్యాణ్ నే విమర్శించాక అక్కడ ఆయనకు చాన్స్ లేదని అంటున్నారు. అయితే రాపాక టీడీపీ ప్రవేశం అంత ఈజీగా అన్న చర్చ కూడా సాగుతోంది. ఎందుకు అంటే రాపాక టీడీపీలో చేరితే అక్కడ బలంగా ఉన్న జనసేనతో మిత్ర బంధం స్టార్ట్ అవుతుంది.పైగా ఒకనాడు జనసేనను వంచించారు అని ఆ పార్టీకి ఆగ్రహం ఉంది. ఇపుడు తమను కాదని టీడీపీలోకి రాపాక వెళ్తే మాత్రం జనసేన ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలని అంటున్నారు. అయితే ఎవరెటు వెళ్తే తమకేంటి అని జనసేన అనుకుంటే మాత్రం రాపాక సైకిలెక్కేసినట్లే. మొత్తానికి రాపాక 2009లో తొలిసారి కాంగ్రెస్ నుంచి గెలిచారు. 2019లో జనసేన నుంచి గెలిచారు. ఆ మీదట వైసీపీ, ఇపుడు టీడీపీ అంటూ పార్టీ మారితే మాత్రం ఆయనకు రాజోలులో పట్టు దొరుకుతుందా ఆయన అనుకున్న గమ్యం చేరగలరా అన్నది కాలమే చెప్పాల్సి ఉంది.

భాగమతి రైలు ప్రమాదం.. సమాచారం ఉంటే వెల్లడించండి: దక్షిణ రైల్వే

చెన్నై: ఈనెల 11న తమిళనాడులోని కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును మైసూరు- దర్భంగా ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ప్రమాదంలో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. కాగా ఈ ఘటనపై విచారణ కొనసాగుతోంది. ఈ నెల 16, 17వ తేదీల్లో భాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంపై చెన్నైలో రైల్వే ఉన్నతాధికారులు దర్యాప్తు చేయనున్నారని రైల్వే ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఘటనకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే ప్రజలు తమను సంప్రదించాలని దక్షిణ రైల్వే సోషల్ మీడియా వేదికగా ప్రకటన వెలువరించింది. రైలు ప్రమాదంపై అధికారులు భిన్న కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ప్రమాదానికి కారణం సాంకేతిక లోపమా? సిగ్నలింగ్ వైఫల్యమా? కుట్ర కోణమా? ఇతర కారణాలేమైనా ఉన్నాయా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎవరి వద్ద అయినా ఆధారాలు ఉంటే..వాటితో పాటు చట్టబద్ధమైన విచారణకు హాజరు కావాలని కోరారు. కాగా ఈ కేసు విచారణ పార్క్ టౌన్‌లోని చెన్నై డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) కార్యాలయంలో రైల్వే భద్రత కమిషనర్ నేతృత్వంలో జరగనున్నట్లుగా వెల్లడించారు.మైసూరు నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా బిహార్‌లోని దర్భాంగ వెళ్లాల్సిన భాగమతి ఎక్స్‌ప్రెస్ (12578) రైలు శుక్రవారం వేగంగా వచ్చి తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును ఢీకొన్న విషయం తెలిసిందే. దీంతో 13 కోచ్‌లు పట్టాలు తప్పాయి. కొన్ని చెల్లాచెదురుగా పడిపోగా, మరికొన్ని ఒకదాని పైకి మరొకటి ఎక్కాయి. ఈ ప్రమాదంపై స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు తిరువళ్లూరు పోలీసులు నాలుగు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఘటనకు గల కారణాలను తెలుసుకోవడానికి ఎన్ఐఏతో సహా వివిధ ఏజెన్సీల బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.

జమ్మూ కశ్మీర్ సీఎంగా.. 16న ఒమర్ అబ్దుల్లా ప్రమాణం

జమ్మూ కశ్మీర్ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారయ్యింది. కొత్త సీఎంగా అక్టోబర్ 16న ఒమర్ అబ్దుల్లా ప్రమాణం చేయనున్నారు. ఇందుకు సంబంధించి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఒమర్‌ను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. రాష్ట్రపతి పాలన ఎత్తివేసిన మరుసటి రోజే తాజా పరిణామం చోటుచేసుకుంది.జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్‌సీ శాసనసభాపక్షనేతగా ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్‌సీతోపాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జీకి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో అక్టోబర్ 16న కొత్త ప్రభుత్వ ఏర్పాటు, సీఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించారు.

శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచారం ఘటనపై ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ

కఠిన చర్యలతో మహిళలపై నేరాలకు అడ్డుకట్ట:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



అమరావతి అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) మహిళలపై నేరాలు చేసేవారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాల విషయంలో నిందితులకు ఖచ్చితంగా, వేగంగా శిక్ష పడేలా దర్యాప్తు సాగాలని సిఎం ఆదేశించారు. మహిళలపై నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదనే భయం నేరగాళ్లలో రావాలని చంద్రబాబు అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్ళపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనపై ముఖ్యమంత్రి డీజీపీ, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా, చిలమత్తూరు మండలం, నల్లబొమ్మనిపల్లిలో అత్తాకోడళ్లపై సామూహిక అత్యాచార ఘటనలో జరుగుతున్న విచారణపై సమీక్షించారు. ఈ ఘటనలో నిందితులకు తక్షణం శిక్షలు పడేలా చేయాల్సిన అవసరం ఉందన్న ముఖ్యమంత్రి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి కేసును విచారించాలని అన్నారు. దీని కోసం హైకోర్టుకు విన్నవించి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటానికి, మహిళలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దీనితో పాటు గతంలో బాపట్ల జిల్లాలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనపైనా ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరిపించి నిందితులకు వెంటనే శిక్ష పడేలా చేయాలని సిఎం అన్నారు. లైంగిక వేధింపులు, మహిళలపై దాడి వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించి త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. శ్రీ సత్యసాయి జిల్లా ఘటనకు సంబంధించి ఇప్పటికే పలు కీలక అంశాలను దర్యాప్తు బృందం రాబట్టిందన్నారు. అత్యాచారానికి పాల్పడ్డ నిందితులు దొంగతనాలకు పాల్పడుతుండటంతో పాటు అత్యాచారాలకు పాల్పడతారన్న అంశం విచారణలో తేలిందన్నారు. నేరగాళ్లను గుర్తించడానికి, కట్టడి చేయడానికి, కఠినంగా శిక్షలు వేయడానికి టెక్నాలజీ ద్వారా సాక్ష్యాలను సేకరించాలని సిఎం అధికారులకు ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సిసి కెమేరాలు సహా అందుబాటులో ఉన్న అన్ని సాంకేతిక అంశాలను వాడుకోవాలని సూచించారు. నేరస్తులను వెంటనే గుర్తించే వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం ఉందని సిఎం అన్నారు. ఇప్పటికే ఉన్న సీసీటీవీ కెమెరాలను పూర్తిగా అందుబాటులోకి తేవడంతో పాటు కొత్తవాటిని ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. అదే విధంగా నేరాలను అరికట్టేందుకు ప్రజల సహకారం కూడా తీసుకోవాలని.....ఎక్కడైనా లైంగిక వేధింపులు, ఘర్షణలు, వివాదాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఆ సమాచారాన్ని, వాటికి తగ్గ ఆధారాలను పోలీసులతో పంచుకోవాలని సిఎం కోరారు. ప్రజల సహకారంతో నేరాల అడ్డుకట్ట మరింత సమర్థవంతంగా చేయవచ్చని సిఎం అన్నారు. పోలీసులకు సమాచారం పంపిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామనే నమ్మకాన్ని కూడా పోలీసు శాఖ కల్పించాలని సిఎం అన్నారు. ఈ విషయంలో అపోహలు తొలగించి ప్రజల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు. ప్రజల ప్రాణాలకు, మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రతి వ్యక్తికి, ప్రతి మహిళ స్వేచ్ఛగా తిరిగేలా రాష్ట్రంలో శాంతి భద్రతలు కల్పించేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని సిఎం చంద్రబాబు అన్నారు.

పుష్ప 2.. ఇది నిజమైతే కిక్కే కిక్కు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'పుష్ప: ది రూల్' ఇప్పటికే అభిమానుల్లో విపరీతమైన అంచనాలు పెంచేసింది. ఎప్పుడో ఆగస్టు 15న రిలీజ్ కావాల్సిన ఈ సినిమా అనేక కారణాల వలన డిసెంబర్ 6కి జంప్ అయ్యింది, అయినప్పటికీ మళ్ళీ పలు కారణాలతో విడుదల తేదీ వాయిదా పడే ప్రమాదం ఉందని టాక్ వచ్చింది. కానీ అందులో నిజం లేదని మైత్రి వారు ఎదో ఒక అప్డేట్ తో డిసెంబర్ 6కి రావడం పక్కా అని ఒక క్లారిటీ ఇస్తున్నారు. ఇక తాజా సమాచారం ప్రకారం మరో కిక్కిచ్చే విషయం ఏమిటంటే.. డిసెంబర్ 5ని చిత్ర యూనిట్ విడుదల తేదీగా లాక్ చేసిందని తెలుస్తోంది. ఆ వివరాల్లోకి వెళితే. దేశ వ్యాప్తంగా భారీగా అభిమానులను సంపాదించుకున్న ఈ ఫ్రాంచైజీ, ఇప్పుడు రెండో భాగం మీద భారీ అంచనాలు పెంచుకుంది. సినిమా అన్ని ప్రధాన భాషల్లో విడుదల కానుంది, అందులో కూడా పాన్ ఇండియా లెవెల్లో ఈ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను సెట్ చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పవచ్చు. ఇక డిసెంబర్ 4న యూఎస్ఏలో ప్రీమియర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంటే డిసెంబర్ 5న ఇండియాలో రిలీజ్ అవుతుందని అర్థమవుతుంది. ఈ విడుదల డేట్ వలన మరే పెద్ద చిత్రాల పోటీ ఉండకుండా, పుష్పకు ప్రీమియర్ లార్జ్ ఫార్మాట్ ప్రదర్శనలతో మంచి వసూళ్లు వచ్చే అవకాశముంది. ప్రత్యేకంగా క్రిస్మస్ సీజన్ ముందు దాదాపు రెండు వారాలపాటు సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించేలా ఉండబోతోంది. ఇప్పటికే పుష్ప ఫ్రాంచైజీకి భారీ ఫ్యాన్ బేస్ ఉన్న కారణంగా, ఈ సినిమాకు సంబంధించిన పాటలు కూడా ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 5న రిలీజ్ డేట్ లాక్ చేయడం ఫ్యాన్స్‌కి మూడ్ ఎలివేటింగ్ న్యూస్‌గా మారింది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అల్లు అర్జున్ తో పాటు రష్మిక మందన్నా, ఫహద్ ఫాసిల్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఈ సినిమాలో అల్లు అర్జున్ లుక్ పై భారీ అంచనాలున్నాయి. ఇంకా, ఫహద్ ఫాసిల్ ప్రధాన పాత్రలో ప్రతినాయకుడిగా చేసే సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ సినిమా మ్యూజిక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దేవీ శ్రీ ప్రసాద్ అందిస్తున్న సంగీతం ఇప్పటికే ట్రెండింగ్‌లో ఉంది. మొదటి భాగం 'పుష్ప: ది రైజ్' లోని 'శ్రీవల్లి' పాట వంటి పాటలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసాయో మనందరికీ తెలిసిందే. రెండో భాగం 'పుష్ప: ది రూల్' లో కూడా పాటలు, బీజీఎం ప్రేక్షకులను అలరిస్తాయని మ్యూజిక్ లవర్స్ అంచనా వేస్తున్నారు.

పక్కింట్లోకి తొంగి చూస్తూ దొరికిపోయిన నటి

తెలుగు, తమిళంలో యువహీరోల సరసన నటించింది రెజీనా కసాండ్రా. దాదాపు దశాబ్దంన్నర కెరీర్ ని పూర్తి చేసింది. ఇటీవల అగ్ర హీరోల చిత్రాల్లోను కీలక పాత్రల్లో నటిస్తోంది. తళా అజిత్ కుమార్ హీరోగా నటిస్తున్న విడతలి చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, కథను మలుపు తిప్పే పాత్రలో రెజీనా కసాండ్రా నటిస్తోందని సమాచారం. ఇటీవలి ఇంటర్వ్యూలో రెజీనా కసాండ్రా తన సినిమాల గురించి మాట్లాడుతూ.. వ్యక్తిగతంగాను మాట్లాడింది. తన బాల్యంలోని ఒక సంఘటన గురించి చెప్పింది. ఊహించని ఓ ఘటనలో తాను తన తల్లికి దొరికిపోయి చీవాట్లు తిన్నానని వెల్లడించింది. తమ పక్క ఇంట్లో ఏదో అలజడి చెలరేగగా, అక్కడ ఏం జరుగుతుందో చూడాలన్న తహతహతో తాను తొంగి చూడటం ప్రారంభించానని, అది చూసిన అమ్మ తనపై విరుచుకుపడిందని తెలిపింది. దీంతో పక్కింట్లో ఏం జరుగుతుందో చూడాలనుకోవడం తప్పని అర్థమైందని తెలిపింది. ఒకరి విషయాల్లో అనవసరంగా వేలు పెట్టకూడదని జ్ఞానబోధ అయ్యిందని అంగీకరించింది. రెజీనా కసాండ్రా తొలుత మోడల్ గా కెరీర్ ప్రారంభించి కొన్ని వాణిజ్య ప్రకటనలలో నటించింది. ఆ తర్వాత తమిళ హీరో ప్రసన్న 'కంద నాన్ సాతో' చిత్రంలో చిన్న పాత్రతో తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం తమిళం, తెలుగు, హిందీ వంటి పలు భాషల్లో నటిస్తోంది. తెలుగులో సందీప్ కిషన్ సరసన రొటీన్ లవ్ స్టోరీ చిత్రంతో అడుగుపెట్టింది. ఇక్కడ వరుసగా సినిమాలు చేస్తోంది. మరోవైపు రెజీనా ఇటీవల వరుసగా తమిళ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అజిత్ సరసన నటించిన 'విడతల' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీ కోసం చాలా ఆసక్తిగా వేచి చూస్తున్నానని రెజీనా తెలిపింది. సతీష్ నటించిన కంజురింగ్ కన్నప్పన్‌లో రెజీనా భూతవైద్యురాలిగా నటించింది. సాధారణంగా నటీమణులు చాలా స్థాయిని కలిగి ఉంటారు. బహిరంగంగా డేటింగ్ , వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడరు. అయితే అవన్నీ ఏ మాత్రం పట్టించుకోని రెజీనా కసాండ్రా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. ఇటీవలి ఇంటర్వ్యూలో రెజీనా తాను ఒకరికి మించి ఎక్కువమందితో రిలేషన్‌షిప్‌లో ఉన్నానని బహిరంగంగా వెల్లడించింది.

ఇక చరణ్ పండక్కే..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' మూవీ స్టార్ట్ అయ్యి మూడేళ్లు అవుతుంది. శంకర్ లాంటి స్టార్ డైరెక్టర్ తో చరణ్ మూవీ చేస్తున్నాడనేసరికి ఈ చిత్రంపై ఆరంభంలో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. అయితే శంకర్ గేమ్ చేంజర్ షూటింగ్ జరుగుతూ ఉండగానే ఇండియన్ 2 కూడా తిరిగి మొదలు పెట్టాడు. ఈ రెండు సినిమాలు షూటింగ్ ఒకదాటి తర్వాత ఒకటి చేస్తూ వచ్చారు. దీంతో మూవీ కంప్లీట్ కావడానికి మూడేళ్ళు పట్టింది. ఈ లోపు 'గేమ్ చేంజర్' సినిమాపై ఉన్న బజ్ మొత్తం తగ్గిపోయింది. ప్రస్తుతం ఈ సినిమాపై పబ్లిక్ అటెన్షన్ పెద్దగా లేదు. మెగా ఫ్యాన్స్ మాత్రమే ఈ సినిమాపై కొంత హోప్ పెట్టుకున్నారు. 'ఆర్ఆర్ఆర్' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి పాన్ ఇండియా రేంజ్ లో 'గేమ్ చేంజర్' మూవీ వస్తూ ఉంది.

హిట్ లిస్ట్‌లో సిద్దిఖీ కుమారుడు..

ముంబయి: ఎన్సీపీ కీలక నేత, బాలీవుడ్ మిత్రుడు, మాజీ మంత్రి బాబా సిద్దిఖీ (66) హత్యతో ముంబయి నగరం ఉలిక్కిపడింది. ఆ కేసును విచారిస్తోన్న పోలీసులకు మరో కీలక విషయం తెలిసినట్లు సమాచారం. ఆయన కుమారుడు, ఎమ్మెల్యే జీషన్ సిద్దిఖీ కూడా బిష్ణోయ్ గ్యాంగ్ హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రి కుమారులను చంపేందుకు కాంట్రాక్టు ఇచ్చినట్లు షూటర్లు విచారణలో పేర్కొన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.హత్య జరిగిన ప్రాంతంలోనే సిద్దిఖీ, ఆయన కుమారుడు ఉంటారని తమకు ఆదేశాలు ఇచ్చిన వ్యక్తులు చెప్పారని షూటర్స్ వెల్లడించారు. ఇద్దరిపైనా దాడి చేసే వీలులేకపోతే.. ఎవరు దొరికితే వారిని హత్య చేయాలని చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడించారు. జీషన్ సిద్దిఖీ కాంగ్రెస్ టికెట్‌పై వంద్రే ఈస్ట్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డాడన్న ఆరోపణలతో పార్టీ ఆయన్ను బహిష్కరించింది.ముగ్గురు దుండగులు ఆరు రౌండ్ల కాల్పులు జరపడంతో బాబా సిద్దిఖీ ప్రాణాలు కోల్పోయారు. దుండగులు ఆయనపై కాల్పులు జరుపుతున్న సమయంలో నవరాత్రి ఊరేగింపులో బాణసంచా కాలుస్తుండటంతో కాల్పుల శబ్దం బయటకు వినిపించలేదు. ఇది ఒక కిరాయి హత్యని, వ్యాపార లావాదేవీల్లోగానీ, మురికివాడ అభివృద్ధి ప్రాజెక్టులో విభేదాలవల్లగానీ జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. సిద్దిఖీని తామే చంపామని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. వచ్చే నెలలో ఎన్నికలు జరిగే అవకాశమున్న మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఈ హత్య కలకలం రేపుతోంది.

మహారాష్ట్రలో అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం పెరుగుతోంది: సంజయ్ రౌత్

ముంబయి: ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) సీనియర్ నేత, సల్మాన్‌ఖాన్ స్నేహితుడు బాబా సిద్ధిఖీహత్య నేపథ్యంలో శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత మహాయుతి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో గ్యాంగ్ వార్‌లు, అండర్ వరల్డ్ డాన్‌ల ప్రభావం పెరుగుతోందని దుయ్యబట్టారు. ఈ కుట్రలు గుజరాత్‌లో జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల గుజరాత్‌లో రూ.5,000 కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమైన విషయం గురించి ప్రస్తావిస్తూ అంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయంటే ఇంకా దేశంలో ఏ స్థాయిలో డ్రగ్స్ పంపిణీ అయ్యుంటాయో అని అనుమానం వ్యక్తం చేశారు.మహారాష్ట్ర ప్రభుత్వానికి గుజరాత్‌కు చెందిన అండర్ వరల్డ్ డాన్‌ల మద్దతు ఉందని సంజయ్ రౌత్ ఆరోపించారు. నిజంగా వారితో ఎటువంటి సంబంధాలు లేకపోతే సిద్దిఖీ హత్యకు కుట్ర పన్నిన వారికి శిక్ష విధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేకు సవాలు విసిరారు. "బద్లాపూర్ లైంగిక వేధింపుల కేసులో చర్య తీసుకున్న తర్వాత శిందే తనను తాను సింహమని ప్రకటించుకున్నారు. అదే నిజమైతే, ఆయనకు ధైర్యముంటే సిద్దిఖీ హత్యకు కుట్రపన్నిన వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి" అని రౌత్ అన్నారు.ఎన్సీపీ నేత బాబా సిద్దిఖీ శనివారం రాత్రి తన కుమారుడి కార్యాలయం ముందు టపాసులు కాలుస్తున్న సమయంలో హరియాణాకు చెందిన గుర్మయిల్ బల్జిత్ సింగ్, యూపీకి చెందిన ధర్మరాజ్‌రాజేష్ కశ్యప్ అనే యువకులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన ఆసుపత్రిలో కన్నుమూశారు. ఈ కేసులో అరెస్టయిన హరియాణాకు చెందిన కర్నైల్ సింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధర్మరాజ్ కశ్యప్ అనే ఇద్దరు నిందితులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్)కు చెందినవారమని పేర్కొన్నారు. అనంతరం సిద్దిఖీని హత్య చేసింది తామే అని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.ఈ హత్య నేపథ్యంలో రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై సీఎం ఏక్‌నాథ్ శిందే స్పందించారు. హత్యకు పాల్పడింది బిష్ణోయ్ గ్యాంగ్ అయినా..మరే ఇతర అండర్ వరల్డ్ సంస్థ అయినా తమ నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

యుద్ధ పరిస్థితుల అదుపులో హారిస్ కంటే ట్రంపే మెరుగు

వాషింగ్టన్: నవంబరు నెలలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య ఉత్కంఠ పోటీ నెలకొంది. సర్వేల్లో ఇద్దరికీ వచ్చే ఓట్లలో పెద్దగా తేడా ఉండడం లేదు. దాంతో అధ్యక్ష పీఠంపై కూర్చునేదెవరో అంచనావేయలేని పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ స్వల్ప ఆధిక్యాన్ని ప్రదర్శించారు. ఇజ్రాయెల్-హమాస్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలను డీల్ చేయడంలో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ కంటే ఆయనే మెరుగని వాల్‌స్ట్రీట్ జర్నల్ ఓపీనియన్ పోల్‌లో వెల్లడైంది. ఏడు రాష్ట్రాల్లో ఒక్కోచోట 600 మంది నమోదిత ఓటర్లు ఇందులో పాల్గొన్నారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబరు 8 మధ్యలో దీనిని నిర్వహించారు. ఆరి జోనా, మిషిగన్, జార్జియాలో కమలా హారిస్ ముందంజలో ఉండగా.. నెవెడా, పెన్సిల్వేనియాలో ట్రంప్ ఆది, క్యం ప్రదర్శించారు. నార్త్ కరొలైనా, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో ఇద్దరి మధ్య పోటాపోటీ నెలకొంది. ఈ యుద్ధాల వేళ ట్రంప్ దేశాన్ని మెరుగ్గా నడిపిస్తారని సర్వేలో అభిప్రాయం వ్యక్తమైంది. ఆర్థిక వ్యవస్థ, వలసదారుల సమస్యను ట్రంప్ బాగా డీల్ చేయగలరని, హౌసింగ్, ఆరోగ్య సంరక్షణ అంశాల విషయంలో హారిస్ మెరుగైన నిర్ణయాలు తీసుకుంటారని వెల్లడైంది. అమెరికాలో ఓటర్లు చాలామంది తాము ఏ పార్టీకి మద్దతిస్తామో ముందే వెల్లడిస్తారు. రిపబ్లికన్లుగా, డెమోక్రాట్లుగా గుర్తింపు పొందుతారు కూడా! తద్వారా ఏయే రాష్ట్రాల్లో రిపబ్లికన్లకు, డెమోక్రాట్లకు మద్దతు ఉందనేది దాదాపుగా తెలిసిపోతుంది (అలానే ఓటు వేయాలన్న నియమం ఏమీ లేదు). అయితే కొన్ని రాష్ట్రాల్లో ప్రజలు మాత్రం పార్టీల సిద్ధాంతాలకు కట్టుబడకుండా తటస్థంగా ఉంటారు. ఏ పార్టీకి గుడ్డిగా మొగ్గు చూపరు. ఇవే ఎన్నికల్లో కీలకంగా పరిణమించి... ఫలితాలను మార్చేస్తుంటాయి.

అర్జీలపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలి- డిఆర్ఓ

మచిలీపట్నం అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)మచిలీపట్నం ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా విచారణ నిర్వహించి అర్జీ దారుని సమస్యలు విని, పరిష్కరించాలని డి.ఆర్.ఓ కే చంద్రశేఖర రావు అన్నారు.సోమవారం కలెక్టరేట్లో మీటింగ్ హాల్లో డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీదేవి మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో అర్జీల పరిష్కారంపై సమీక్షించారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అధికారులు ప్రజల నుండి వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించాలన్నారు. వచ్చిన అర్జీలు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలని అర్జీ దారులతో మాట్లాడాలని, వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి కోర్టు ధిక్కరణ కేసులలో సత్వరమే ఒకాలత్తులు ఫైల్ చేయాలన్నారు. ఆర్టిఐ యాక్ట్ అమలకు సంబంధించి ప్రతి శాఖలో నోటిపై చేయబడిన పి ఐ ఓ, ఏపీఐవో, మొదటి అప్పిలేట్ అధికారి వివరాలు వెంటనే సమర్పించాలన్నారు. వివరాలు ప్రతి కార్యాలయంలో డిస్ప్లే చేయాలని, ఈ సమాచారం డిస్ట్రిక్ట్ పోర్టల్ లో కూడా పెడతామన్నారు. ప్రతి నెల 5వ తేదీలోగా ఆర్టిఐ పిరియాడికల్ రిపోర్టులు పంపాలన్నారు. కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉపకలక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల నుండి వచ్చిన అర్జీలు తగిన విచారణ నిర్వహించాలని, విచారణ నివేదికలను కలెక్టరేట్లో అర్జీల విభాగానికి పంపితే జిల్లా కలెక్టర్ వారి ఆమోదం కొరకు ఫైల్ పెట్టడం జరుగుతుందని, కలెక్టర్ వారి ఆమోదంతో క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని జిల్లాలో అన్ని శాఖల అధికారులు అనుసరించాలన్నారు.**మీకోసంలో అందిన అర్జీలలో.. ..**తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామ పరిధిలో తాము పండించిన పరి, పసుపు పంటలు వరద ముంపుకు గురయ్యాయిని, నష్టపరిహారం అందలేదని మోర్ల సత్యనారాయణ, శివ పార్వతి, లుక్క శివ నారాయణ, రమాదేవి తదితర రైతులు మీకోసం లో అర్జీలు సమర్పించారు.పెడన మండలం సేరివర్తులపల్లి, ముచ్చలిగుంట గ్రామానికి చెందిన రైతులు జున్ను నారాయణమ్మ, పుట్టి బ్రహ్మయ్య అధిక వర్షాలకు దెబ్బతిన్న వరి పంటకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు స్థానిక కాలెఖాన్ పేటకు చెందిన తుమ్మ రాఘవులు ఆధార్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ డాక్టర్ జై గీతాబాయి, డీఈవో తహెరా సుల్తానా, హౌసింగ్ పీడీ ఎస్ వెంకట్రావు, ఉద్యాన శాఖ అధికారి జే.జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, సిపిఓ గణేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

యర్రం రెడ్డి పల్లె సర్పంచ్ నాదెండ్ల రంగయ్య ను పరామర్శించిన దారపనేని

కనిగిరి అక్టోబర్ 14 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సమీప బంధువు యర్రం రెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ నాదెండ్ల రంగయ్యను సోమవారం పరామర్శించారు. ఇటీవల కొంత అస్వస్థతకు గురైన నాదెండ్ల రంగయ్య మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని కార్పొరేట్ హాస్పటల్లో చికిత్స చేయించుకొని స్వగ్రామానికి చేరుకున్న సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని తెలిపారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా యర్రం రెడ్డి పల్లి సర్పంచ్ నాదెండ్ల రంగయ్య ఆరోగ్య పరిస్థితిపై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, దారపనేని కృష్ణ, మిరియం సుబ్బారాయుడు పరామర్శించిన వారిలో ఉన్నారు.

తుఫాన్ నేపథ్యంలో అధికారులతో సమావేశం అయిన ఆర్డీవో పావని

● పెన్నా నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన ఆర్డీవో పావని, సీఐ వేమారెడ్డి

సంగం, అక్టోబర్ 14 (వార్తప్రభ): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలంలో తుఫాన్ నేపథ్యంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆర్డీవో పావని. అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు జోరుగా పడుతున్నాయి. ఉదయం నుండి ఆకాశం దట్టమైన నల్లటి మేఘాలు కమ్ముకొని జోరుగా వర్షం కురుస్తుంది. ఈ వర్షాలు మూడు రోజులపాటు పడనున్న నేపథ్యంలో మండల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని లోటట్టు ప్రాంత లు మరియు పెన్నానది పరివాహక ప్రాంతాలైన సంగం, కోలగట్ల వీర్లగుడిపాడు, గ్రామాలలో ఆర్డీవో పావని, సిఐ వేమారెడ్డి పర్యటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత కాలనీలను పరిశీలించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాలేట్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

ఘనంగా గార్వి పండగ

గౌసే ఆజం జెండా ఊరేగింపు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 14 (వార్త ప్రభ ప్రతినిధి):- పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ముస్లిం సోదరులు గార్వి పండుగను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసేఆజం చిహ్నమైన జెండాను అంగరంగ వైభవంగా ఊరేగింపు మహోత్సవం నిర్వహించారు. మేళ తాళాలతో వీధుల వెంట ఊరేగింపుగా సాగారు. గార్వి పండగ సందర్భంగా ఈనెల 17న పశ్చిమ ఇబ్రహీంపట్నం మసీదు వద్ద భార్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఇబ్రహీంపట్నం మసీద్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా, కోశాధికారి కరీముల్లా, వైస్ ప్రెసిడెంట్ షేక్ దావూద్, షేక్ గౌరే, కమిటీ సభ్యులు గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం మండలంలో అత్యంత వైభవంగా ప్రారంభమైన 'పల్లెపండుగ'!

● ముచ్చినపల్లి నుంచి పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు. ● పల్లెపండుగతో అభివృద్ధి పరుగులు. ● మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు.

రెడ్డిగూడెం అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి):రెడ్డిగూడెం మండలంలో అత్యంత వైభవంగా పల్లె పండుగ కార్యక్రమం ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శ్రీకారం చుట్టారు. రెడ్డిగూడెం మండలంలోని ముచ్చినపల్లి గ్రామం నుంచి రహదారుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు సోమవారం భూమిపూజ చేశారు. ముచ్చినపల్లిలో ముచ్చినపల్లిలో 600 మీటర్ల పొడవునా నిర్మించనున్న 2 రహదారులకు రూ.30.00 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రెడ్డిగూడెం మండల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించనున్నామని తెలిపారు .

సంక్రాంతి నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సంక్రాంతి నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు. ఈనెల 20 వరకు జరగనున్న 'పల్లె పండుగ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 23న మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభల్లో ఆమోదించిన పనులను 'పల్లె పండుగ' కార్యక్రమంలో చేపట్టినట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.22.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెట్టించడమే పల్లెపండుగ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.భూమిపూజకు విచ్చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), టీ డి పీ మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి , ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో మద్యం షాపులకు కేటాయింపులు!!!

మచిలీపట్నం అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)కృష్ణాజిల్లాలో మద్యం షాపులకు లాటరీ పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సమక్షంలో సోమవారం స్థానిక హిందూ కళాశాలలో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ ప్రకారం కృష్ణాజిల్లాలో 123 మద్యం షాపులకు లాటరీ పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 123 షాపులకు 2942 దరఖాస్తులు వచ్చాయని, వీటి ద్వారా రూ 58.84 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి వచ్చాయని అన్నారు. జిల్లాలో అత్యధికంగా తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో షాప్ నెంబర్ 117 కు 57 దరఖాస్తులు వచ్చాయని, తదుపరి ఉయ్యూరులో షాపు నెంబర్ 116 కు 52 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డిఓ కె స్వాతి, ఎక్సైజ్ స్టేషన్ ల వారి నియమించబడిన పరిశీలకులైన అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు

వజ్రకరూరు మండలంలో చిరుత కలకలం

వజ్రకరూరు అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలోని ప్రసిది గాంచిన జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర ఉన్న రామప్ప కొండలో చిరుత పులి కలకలం రేపుతుంది. సోమవారం ఉదయం 9 - 10 గంటల సమయంలో కొండలోని ఒక గుట్ట పై తిరుగుతూ ప్రజలను భయదోళనకు గురిచేసింది·

తిరుమలకు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

అధికారులతో టీటీడీ ఈఓ జె.శ్యామల రావు

తిరుమల అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈఓ జె.శ్యామల రావు ఆదేశించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికపై టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ 48 గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందనే వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో టీటీడీ 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందనీ, మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈఓ స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈఓ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు, తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొండ చరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలనీ, ఘాట్ రోడ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్తు అంతరాయ పరిస్థితిల్లో జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఐటీ విభాగం భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య శాఖ అంబులెన్సు లను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలనీ, ఘాట్ రోడ్డులలో జేసీబీ, ట్రక్కులు, ట్రాక్టర్లు తగిన సిబ్బందిని సంసిద్ధంగా ఉంచుకుని సమాయత్తంగా ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు ఇంజనీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే అగ్ని మాపక సిబ్బంది వేగంగా స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సిఈ సత్య నారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు మరియు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎవాంజెలిస్టా టోరిసెల్లీ



శూన్యం(వ్యాక్యూమ్) గురించి ఒకప్పుడు ఎవరికీ పెద్దగా తెలియదు. శూన్యాన్ని శాస్త్రీయంగా నిరూపించటానికి ఎన్నో పరిశోధనలు చేశారు. ఎవాంజెలిస్టా టోరిసెల్లీ అనే శాస్త్రవేత్త గెలీలియో కి సహాయకుడిగా పనిచేశాడు. ఈయన శూన్యంని ప్రయోగపూర్వకంగా నిరూపించారు. ఈయన ఇటలీ రాజధాని రోమ్ లో 1608 అక్టోబర్ 15న జన్మించారు. ఆయన 1643వ సంవత్సరంలో ఒక సన్నని గాజునాళంలో పాదరసాన్ని నింపి ఆ నాళం మరో చివరను తన వేలితో మూశాడు. నాళాన్ని అలాగే వెనక్కి తిప్పాడు. కానీ అందులోని పాదరసం కింద పడలేదు. పైగా తన వేలికీ, పాదరసానికీ మధ్య ఖాళీ స్థలం కూడా ఉంది. అంత బరువైన ద్రవాన్ని బయటపడిపోకుండా ఆపిన ఆ ఖాళీ ప్రదేశాన్ని 'వ్యాక్యూమ్'(భారరహిత ప్రదేశం- శూన్యం) అని అంటారు. అలాంటి ప్రయోగాలను మొట్టమొదట చేసింది టోరిసెల్లీనే.ఎవాంజిలెస్టా టోరిసెల్లి భారమితిని కనుగొన్నాడు. 1664లో ఇటలీలో కనుగొన్నాడు. ఇది వాతావరణ పీడనాన్ని కొలిచేందుకు ఉపయోగించబడుతుంది, ముఖ్యంగా వాతావరణాన్ని అంచనా వేయడానికి మరియు హెచ్చు తగ్గులను నిర్ణయించడానికి ఉపయోగిస్తారు. టోరిసెల్లీ చిన్నప్పటి నుంచి శాస్త్రీయ పరిశోధన, గణిత శాస్త్రం పట్ల విపరీతమైన ఆసక్తి చూపించే వాడు. టోరిసెల్లీలోని గణితశాస్త్ర ప్రతిభ, భౌతికశాస్త్రంలో మక్కువను గమనించిన గెలీలియో అతణ్ని తన సహాయకునిగా నియమించుకున్నారు. అంతటి మేధస్సు, పట్టుదల ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకం.

-కొల్లాబత్తుల సూర్య కుమార్.

అమ్మ ఆకాంక్ష!!

ఆదరించే నేస్తము
కావాలోయ్! శోకాన
ఆపదలో సాయపడు
వారు మిన్న లోకాన
కన్నీటిని తుడిచే
వారు కదా మిత్రులు
పొరపాట్లను క్షమించే
మనుషులే ఇలవేల్పులు
వెన్నుపోటు పొడవని
వ్యక్తులే మహనీయులు
అవనిలో చూడంగా
అనిశమూ స్మరణీయులు
ఉండాలి వ్యక్తిత్వము
పండాలి దైవత్వము
మనిషిగా పుట్టినందుకు
చాటాలి మానవత్వము

-గద్వాల సోమన్న
9966414580

గ్రామ వ్యవసాయ సహాయకులతో సమావేశం

కలువాయి అక్టోబర్ 14 (వార్తాప్రభ) మండలంలోని వ్యవసాయ సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించిన మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రతాప్ ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితి కారణంగా గ్రామ వ్యవసాయ సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించి ప్రస్తుతం నీటి ప్రవాహం అధికంగా ఉన్న పంటకాలువలు కుంటలు నాళాలు పరిశుభ్రం చేసుకుని నీటి ప్రవాహం ఆగకుండా చూసుకోవా లని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం వరి కోతకు వచ్చిన పంట 90 ఎకరాలు వేరుశనగ 10 ఎకరాలు సాగులో ఉన్నవి కాబట్టి వాటికి తగిన జాగ్రత్తలు తీసుకోవలసినదిగా తెలియ చేయటం జరిగినది.రాబోవు రబీ సీజన్ కి గ్రామాల వారీగా వరి పచ్చిశనగ విత్తనాలు ఎంత అవసరం అవుతాయో వ్యవసాయ సహాయకుల ద్వారా అంచనా వేసి అవసరమైన మోతాదులో ఎపి సీడ్స్ ద్వారా ఇండెంట్ పెట్టడం జరుగుతుందని తెలపడం జరిగింది.అలాగే మండలానికి నూతనంగా ఇద్దరు వ్యవసాయ విస్తరణాధికారులను కేటాయించడం జరిగిందని తెలిపారు.దాచురు ఏఈఓ గా కె.చంద్రశ్రీ బి ఎస్సీ (ఎజీ) కలువాయి ఏఈఓగా డి రామకృష్ణ బి ఎస్సీ (ఎజీ). ని నియమించారు.

జిల్లా ఎస్పీ సతీష్ ను ఘనంగా సత్కరించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు.

గుంటూరు : అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి) గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ ను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కొద్దిరోజుల క్రితం ఎస్పీ సతీష్ కు ప్రభుత్వం ఏ.డి.సి అవార్డు ఇచ్చిన సందర్భంలో ఎస్పీ సతీష్ కు అభినందనలు తెలియజేస్తూ సత్కరించారు. సంచాలనాత్మక కొన్ని ప్రముఖ సంఘటనలలో త్వరితగతిన కేసులు చేదించిన సందర్భంలో ఎ.డి.సి అవార్డుకు ఎంపిక అవుతారని, గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కూడా పేద ప్రజల పట్ల జరిగిన అనేక నేరాలను చాలా శ్రద్ధతో చర్యలు తీసుకుంటూ జిల్లాకు వచ్చిన కొద్ది కాలంలోనే ప్రజల మన్ననలు పొందారు. ప్రజలు చెప్పింది చాలా ఓపిక గా విని తక్షణమే చర్యలు తీసుకోవడం ప్రజలకు ఎస్పీ సతీష్ యొక్క వైఖరి పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ సతీష్ పేద ప్రజల పట్ల చాలా శ్రద్ధ చూపిస్తున్నారని, గతంలో కన్నా ఇప్పుడు జరిగిన సంఘటనలు వెంటనే పరిష్కారం అవటం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ కాలంలోనే గుంటూరు జిల్లా వ్యాప్తంగా తనదైన శైలిలో ముందుకు సాగుతున్న జిల్లా ఎస్పీ సతీష్ రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులతో పాటు అత్యున్నత హోదా లో అందరి పొందాలని ఫెడరేషన్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పట్నాల సాయి కుమార్, అజయ్ ఇండియన్, శామ్యూల్,వేముల రాజేష్,కొండవీటి పుల్లారావు,మహేష్ వరదల,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీని కలిసిన ఢిల్లీ సీఎం అతిషి

న్యూ ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ ప్రధాని నరేంద్రమోడీని కలిశారు. ఆమె సీఎంగా బాధ్యతలు స్వీకరించాక దేశ ప్రధాని మోడీని కలవడం ఇదే మొదటిసారి ఢిల్లీ సీఎం అతిషి భేటీ ని ప్రధానమంత్రి కార్యాలయం ఎక్స్ ట్విట్టర్ ద్వారా తెలిపింది.అనంతరం ఆమె మాట్లాడుతూఢిల్లీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి బంగ్లా కేటాయింపు పై గవర్నర్, వర్సెస్ సీఎంవో తో మాటలు యుద్ధం నడిచింది, మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఖాళీ చేసిన బంగ్లాలోకీ ఢిల్లీ సీఎం అతిషి మకాం మార్చారు. ఈ సమయంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ప్రధానితో సమావేశం కావడం ప్రాధా న్యతను సంతరించుకుంది.

80 వేల భక్తులకు దర్శనం.. అనే ఆలోచనలు టిడిబి విరమించుకోవాలి..

● స్పాట్ బుకింగ్ రద్దు ఆలోచనను సైతం వెనక్కి తీసుకోవాలి-బేతి.తిరుమల రావు మరియు యాప.తిరుమల్ ల హెచ్చరిక

కూకట్ పల్లి,అక్టోబర్14 (వార్తప్రభ):శబరిమలలో ఈ మకరవిలుక్కు నుండి కేవలం 80 వేల మందిని మాత్రమే దర్శనానికి అనుమతిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శబరిమల మణికంఠ స్వామి గ్రూప్, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ డిమాండ్ చేసింది. కలియుగ దైవమైన అయ్యప్ప స్వామిని పదునెట్టాంబడినీ అధిరోహించి దర్శించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షల మంది భక్తులు అయ్యప్ప మాల ధరిస్తున్నారు. వారంతా మకరవిలుక్కు నుండి మొదలుకొని జ్యోతి దర్శనం కొరకు స్వామి దర్శనం కొరకు పరితపిస్తూ కఠినమైన దీక్ష చేస్తూ దర్శనం కోసం శబరిమల వెళ్తుంటే, అక్కడి అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల రావు శబరిమల మణికంఠ స్వామి గ్రూప్ ఫౌండర్ యాప. తిరుమల్ అన్నారు. ప్రభుత్వం మాత్రం భక్తుల మనోభావాలను పక్కన పెట్టి, రోజుకి కేవలం 80 వేల మందికి మాత్రమే దర్శనం వర్చువల్ క్యూ ద్వారా కల్పించడం సరైనది కాదని వారు అన్నారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని,వారికి శబరిమల చేరుకుని అయ్యప్పను దర్శించుకునేందుకు ఎటువంటి ఆటంకాలు ఎదురుకాకుండా అక్కడి ప్రభుత్వం, ట్రావెంకోర్ దేవస్థానం బోర్డు చర్యలు చేపట్టాలని,80 వేల మందికి మాత్రమే దర్శనం అనే యోచనను విరమించుకుని, దర్శనం కొరకు ఇంతకు ముందు వలె స్పాట్ బుకింగ్ సైతం అమలు చేసి, భక్తులకు అయ్యప్పను దర్శించుకునే ఏర్పాట్లు చేయాలని కోరారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులను ఏకతాటిపైకి తీసుకొని వచ్చి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

విద్యుత్ కాంటాక్ట్ కార్మిక సమస్యలు పరిష్కరించండి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):-విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల దశాబ్దాలు తరబడి పని చేస్తున్న పై సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం విఫలమైందని నిపసిస్తూ కాంటాక్ట్ సోమవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కార్మికులు తెలంగాణ లో పర్మినెంట్ ఉద్యోగులతో వేతనాలు సౌకర్యాలు పొందుతున్న రాష్ట్రంలో ఆ పరిస్థితి లేకపోవడం దారుణం అన్నారు.విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు నేటికీ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, కార్మికుల సమస్యల మీద విద్యుత్ యాజమాన్యం పూర్తిగా విస్మరించారని అన్నారు. వెంటనే పిఆర్సి 16 నెలల విడుదల చేయాలని, ప్రస్తుతం కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న గ్రేడ్లను మార్చి గతంలో వలె సర్వీస్ ఇన్సెంటివ్ పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె షెన్నేర్వలి, సిహెచ్ చంద్రశేఖర్, టీ తంబి కుమార్, ఏ నాగేశ్వరరావు కే సుబ్బారావు, కృపయా తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

● పరిచయ సమావేశం లో వైఎస్ఆర్సిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పుంగునూరు గౌతమ్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి):-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి పూనూరు గౌతమ్ రెడ్డి పరిచయ సమావేశం సోమవారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్ఆర్సి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాధ్యతగా పట్టభద్రుల ఓటు నమోదు చేయించాలని, అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి గౌతమ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్సిపి కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు మిక్కిలి శరభయ్య, మండల అధ్యక్షుడు బొంత సాంబశివరావు, కౌన్సిలర్ జోగి రాము,కౌసరా బేగం, కౌన్సిలర్లు, మేకపాటి నాగిరెడ్డి,వాహిద్, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి అందరూ సహకరించాలి.

జవహర్ నగర్, అక్టోబర్,:14 (వార్తా ప్రభ) కలియుగ దైవం, శ్రీ శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ వ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం బాలాజీ నగర్ దేవాలయం నిర్మాణం జరుగుతుండగా నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి, ఆలయ ప్రాంగణానికి విచ్చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణులు ఐక్యంగా నిలబడి తమ హక్కులను, జాతి ప్రయోజనాలకు ఐక్యంగా ఉద్యమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మనుమయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకోజు రమేష్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ అధ్యక్షులు. మారోజు సోమాచారి, గౌరవ సలహాదారులు మనుమయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తాటికొండ శ్రీరాములు చారి, గౌరవ సలహాదారులు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటరమణ చారి, గౌరవ సలహాదారులు విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి, గౌరవ సలహాదారులు విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం మండల అధ్యక్షులు రమేష్ బాబు, మనమయ సంఘం ప్రధాన కార్యదర్శి కాసోజు రమేష్ చారి, మను మయ సంఘం ఉపాధ్యక్షులు కాసోజు ఆంజనేయులు చారి, సింగోజ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

గతంలో మున్సిపల్ చైర్మన్ పై లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు...

-మొన్ననే అమెరిక నుంచి వచ్చావు నీకేం తెలుసు..

అదిలాబాద్ అక్టోబర్ 14 (వార్తాప్రభ). కంది శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన మున్నూరు కాపు సంఘం నాయకులు అమెరిక నుంచి వచ్చి అదిలాబాద్ ని ఆగమాగం చేసి పోతామంటే మున్నూరు కాపు బిడ్డలు ఎవరు నమ్మే ప్రసక్తే లేదని మున్నూరు కాపు సంఘం నాయకుడు సంతోష్ అన్నారు.సోమవారం స్థానిక మీడియా సమావేశంలో మాట్లాడారు.గతంలో జోగు రామన్న,మునిసిపల్ చైర్మన్ పై లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు పుట్టుకొచ్చిందన్నారు.గతంలో ఏ ఏ సభలో,సమావేశాలలో మా మున్నూరు కాపులను ఏమి మన్నారు,కులానికి అవమాన పరిచారన్నారు.అమ్ముడు పోయే జాతి నీ అవమాన పరిచవు.ఈ విషయాన్ని ఎలా మర్చిపోతామన్నారు.హిందూ ఉత్సవ సమితికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి ఎలాంటి సంబంధం లేదన్నారు.విషయాన్ని తెలుసుకోవాలని హితో పలికారు. మున్సిపల్ చైర్మన్ ను ఆహ్వానించలేదని ఎమ్మెల్యే పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి అన్నారు.సొంత మీడియా ఉన్నదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మున్నూరు కాపు బిడ్డలు ఎవరు సహించరన్నారు.

దొరికిన దసరా న్యూసెన్స్ ఐటమ్స్!!

● హీరో ఇజం పక్కనపెట్టి లైఫ్ పైన ఫోకస్ చేయాలి ● పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా అవసరం ● ఇబ్బందికర పరిస్థితులు ఉంటే పోలీసులను సంప్రదించండి ● గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ● గోదావరిఖని ఒకటవ పట్టణ ఇన్ స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)విజయదశమి పండగ రోజున గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన కుమ్ములాట, పిడిగుద్దుల జగడం న్యూసెన్స్ దసరా ఐటమ్స్ పోలీసులకు చిక్కారు. సంఘటన సోషల్ మీడియా వేదికగా వైరల్ అయిన నేపథ్యంలో అంశాన్ని సీరియస్ గా తీసుకున్న ఒకటవ పట్టణ సిఐ ఇంద్రసేనారెడ్డి ప్రత్యేక బృందంతో సంఘటనకు గల కారుకులను పట్టుకొని పోలీస్ స్టేషనుకి తరలించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు ఏసిపి మడత రమేష్. హీరో ఇజం పక్కనపెట్టి లైఫ్ పైన ఫోకస్ చేయాలి అని సూచించారు. బాగా చదువుకుని మంచి ఉద్యోగంలో స్థిరపడాలని ఆలోచనతో ముందుకు సాగాలి తప్ప ఇలాంటి జగడాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడిక్ట్ అయితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. వారిపైన న్యూసెన్స్ కేసు బుక్ చేసినట్లు తెలిపారు. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా అవసరం అని ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లయితే పోలీసులను సంప్రదించాలని సూచించారు ఏసిపి, సీఐ.

ఘనంగా మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు

రెడ్డిగూడెం అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి):రెడ్డిగూడెం ఎన్టీఆర్ యూత్ అధ్యక్షులు మరియు టీడీపి యువ నాయకులు పిడపర్తి మోహనరెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక టీడీపి పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో తె దే పా రెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి,మరియు టీడీపీ నాయకులు బొమ్మిన కోటేశ్వరరావు,పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి,ఉయ్యురు సుబ్బారెడ్డి,చాట్ల చందా, చాట్ల అరుణ్ కుమార్, మల్లాది పోతురాజు, మరికొందరు నాయకులు పాల్గొని మోహన రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు

హత్య కేసులో నిందితుల అరెస్టు.

కూకట్ పల్లి,అక్టోబర్14 (వార్తప్రభ):తాగిన మైకంలో స్నేహితునితో జరిగిన గొడవ కారణంగా అతన్ని విచక్షణారహితంగా ఇనుప రాడ్ తో కొట్టి హత్య చేసిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు మహమ్మద్ ఖలీల్, కట్టా ప్రసాద్ లు అక్టోబర్ 12వ తేదీ రాత్రి కట్టా ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను వడ్డేపల్లి ఎన్క్లేవ్ వద్ద జరుపుకొని అనంతరం అర్ధరాత్రి 2:00 గంటల ప్రాంతంలో దీనబంధు కాలనీ, ఎన్టీఆర్ విగ్రహం వద్దకు వచ్చారు. అక్కడ వారి స్నేహితుడు మహమ్మద్ నదీమ్ పాషా 24 అనే వ్యక్తితో గొడవపడ్డారు.అక్కడ నుండి వెళ్లిపోయి తిరిగి తెల్లవారుజామున 3:00 గంటలకు దిన బంధు కాలనీకి వచ్చి మరల మహమ్మద్ నదీమ్ పాషా పై ఇనుప రాడుతో అతని తలపై, ముఖంపై విచక్షణా రహితంగా కొట్టి తీవ్ర గాయాలు చేసి అతన్ని హత్య చేసి అక్కడినుండి ఫరారయ్యారు.ఈ మేరకు సమాచారం అందుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు కేసు నమోదు చేసుకుని అక్టోబర్ 14వ తేదీన ఇద్దరు నిందితులు మహమ్మద్ ఖలీల్, కట్టా ప్రసాద్ లను అరెస్టు చేశారు. వారి నుండి నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్లు, రక్తంతో తడిసిన బట్టలను స్వాధీనం చేసుకొని జ్యుడీషియల్ క స్టడీ కొరకు నిందితులను న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు. నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కేసును పరిష్కరించినందుకు ఇన్స్పెక్టర్ ను, సిబ్బందిని బాలానగర్ కమిషనర్ అభినందించారు.

ఆల్తుర్తిలో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

పొదలకూరు అక్టోబర్ 14 (వార్తాప్రభ) మండలంలోని ఆల్తుర్తి గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం గ్రామస్తులందరికీ అన్నదానం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పోలేరమ్మ తల్లి చల్లని దయతో పంటలు బాగా పండి గ్రామం సుభిక్షంగా వుండడంతో ప్రతిఏడాది అమ్మవారికి నైవేద్యం పెట్టడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగా నేడు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమం నిర్వహకులు ఆల్తుర్తి ఆటో యువత ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల (అక్టోబర్ 14) (వార్తాప్రభ) :ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం శివ్వారం గ్రామానికి చెందిన రాజీ అంజన్న నిరుపేద అయిన తనకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ మందిర్‌లో పూజారిగా పనిచేస్తున్న మనీష్ కుమార్ మిశ్రా తనకు ఇంటి స్థలం ఉందని తనపై ఆధారపడిన కుటుంబ సభ్యుల పోషణ, పిల్లల సంరక్షణ కొరకు నిరుపేద అయిన తనకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ తన దరఖాస్తులో బెల్లంపల్లి పట్టణంలోని స్మశాన వాటిక, బజార్ ఏరియా, పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో రహదారులకు అడ్డంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేని రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన ఎల్లపు శంకరయ్య తనకు గ్రామ శివారులో పట్టాభూమి ఉందని, పట్టాదారు పాస్ పుస్తకంలో భూమి విస్తీర్ణం తక్కువగా నమోదు కావడంతో పాటు ఇతరుల పేరిట తప్పుగా రికార్డు అయి ఉందని, ఈ పొరపాటును సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, తనకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా సింగరేణి సంస్థ వారు ఆధీనంలోకి తీసుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు.

కేటీఆర్ ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

కూకట్ పల్లి,అక్టోబర్ 14(వార్తప్రభ): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని దసరా పండుగను పురస్కరించుకొని వారి నివాసంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్,కాలేరు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి,అక్టోబర్14 (వార్తప్రభ):హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలను సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్పొరేటర్ కార్యాలయంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వివాహ రెసెప్షన్ లో పాల్గొన్న రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి .

రెడ్డిగూడెం అక్టోబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి):రెడ్డిగూడెం మండలం బూరుగుగూడెం గ్రామ వాస్తవ్యులు శ్రీ రామినేని వెంకటేశ్వరరావు (ఆర్.వి.ఆర్), శ్రీమతి సూర్యవతిల కుమారుడు రామకృష్ణ, హేమలతల వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ రీసెప్షన్ లో సీనియర్ నాయకులు అప్పిడి సత్యనారాయణ రెడ్డి , రెడ్డిగూడెం మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వాదించారు.మరియు ఈ కార్యక్రమం లో తోటకూర రవిబాబు ,చిలుకూరు రామిరెడ్డి , కూనపరాజు పర్వ సర్పంచ్ మాతంగి వెంకటేశ్వర రావు ,పాకాలపాటి ప్రసాద్ రావు ,అడపా శ్రీను , అంజిరెడ్డి ,అప్పిడి సాంబిరెడ్డి , కొండలరావు తదితరులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు.

ప్రజల అప్రమత్తంగా ఉండాలి- సి ఐ వేమారెడ్డి

లోతట్టు జలమయం ప్రాంతాలు పరిశీలన..ఎస్ఐ ప్రభాకర్

చేజర్ల అక్టోబర్ 14 (వార్తాప్రభ) మండలంలోని సోమవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూ ఉండడంతో లోతట్టు జలమయం అయ్యే ప్రాంతాలను సంగం సిఐ వేమారెడ్డి మరియు చేజర్ల ఎస్ఐ ప్రభాకర్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా మండలంలోని పుళ్ళనీళ్లపల్లి నడిగడ్డ అగ్రహారం ఉలవపల్లి పుట్టుపల్లి గ్రామాలలో పర్యటించారు.అక్కడి ప్రజలతో మాట్లాడి వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని అప్రమత్తం చేశారు. ఎటువంటి ఇబ్బంది తలెత్తిన వెంటనే తమకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

అశోక్ నగర్ 15వ వార్డులోని షార్ట్ సర్క్యూట్

కామారెడ్డి అక్టోబర్ 14 (వార్తాప్రభ)కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ షబ్బీర్ అలీ సూచన మేరకు, అశోక్ నగర్ 15వ వార్డులోని షార్ట్ సర్క్యూట్, జరగడంతో వెంటనే విషయం తెలుసుకొని అశోక్ నగర్ 15వ వార్డులోని షార్ట్ సర్క్యూట్, జరగడంతో పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి.కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ 15వ వార్డు కాలనీలో, మహమ్మద్ షబానా, లేట్ మహమ్మద్ నూరుద్దీన్, ఇంట్లో నిన్న రాత్రి జరిగిన షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపడంతో ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వెంటనే స్పందించి, అధికారులతో మాట్లాడి, మా వంతు సహా సహకారాలు అందిస్తామని చెప్పడం జరిగింది.

అంతా...మాఇష్టం....!మమ్మల్ని ఆపేదెవరు...?

● చిన నందిగామలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా ● పట్టపగలే బుడమేరు వాగు నుంచి యాధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా ● ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంప్ చేసి లారీల లో తరలిస్తున్న వైనం ● నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లలో ఇసుక తరలింపు ● పోలీసులు 10 ట్రాక్టర్లు సీజ్ చేసినా... ఆగని ఇసుక అక్రమ రవాణా ● చోద్యం చూస్తున్న జిల్లా అధికార యంత్రాంగం ● నిద్రపోతున్న రెవెన్యూ,ఇరిగేషన్ మైనింగ్ శాఖా అధికారులు

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలం లోని చిన నందిగామ గ్రామంలో బుడమేరు వాగు నుంచి ఇసుక అక్రమార్కులు పట్టపగలే అదేచ్ఛగా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు.ప్రభుత్వ వనరులను కాపాడాల్సిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరు తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇటీవల జి. కొండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ చిన నందిగామ గ్రామంలో బుడమేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 10 ట్రాక్టర్లను సీజ్ చేశారు.అయినా ఇసుక అక్రమార్కులు ఏమాత్రం భయం లేకుండా పట్టపగలే బరితెగిస్తున్నారు. అంతా...మాఇష్టం....! మమ్మల్ని ఆపేదెవరు...? అంటున్నారంటే ఇసుక మాఫియా ఏ స్థాయిలో పెట్రేగిపోతుందో ఇట్టే అర్థమవుతుంది.ఇంత జరుగుతు న్నా...జిల్లా అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది.మరోవైపు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని తెలిసినా రెవెన్యూ, ఇరిగేషన్,మైనింగ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.కొన్ని ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్స్ ఉండవు.మైనర్లే డ్రైవర్లు.

జి.కొండూరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) : బుడమేరు వాగులో ఇసుక మాఫియా రోజురోజుకు పెట్రేగిపోతోంది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ దం దాను కొనసాగిస్తున్నారు.అయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగలు,రాత్రి అనే తేడా లేకుండా పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు వెళ్తున్నాయి.ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకుని నామమాత్రపు జరిమానాలు విధిస్తూ వదిలేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపి స్తున్నారు.ముఖ్యంగా మండలంలోని చిన నందిగామ గ్రామంలో బుడమేరు వాగు నుంచి నిత్యం టన్నులకొద్దీ ఇసుక తరలిపోతోంది.అయినా స్థానిక రెవిన్యూ అధికారులు గానీ,మైనింగ్ శాఖ అధికారులు కానీ కన్నెత్తి చూడటం లేదు.ఇక ఇరిగేషన్ శాఖ అధికారులైతే ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇసుక కొరత ఉండటంతో బుడమేరు వాగు ఇసుక కు డిమాండ్ పెరిగింది. ట్రాక్టర్ ట్రక్కు ఇసుక రూ.3500 నుంచి రూ.4000 ల వరకు విక్రయిస్తున్నారు. ఓవర్ స్పీడ్‌తో వస్తున్న ఇసుక వాహనా లతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుం దోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు.కొన్ని ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు ఉండవు.గుట్టు చప్పుడు కాకుండా నెంబరు ప్లేటు లేని ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు.చిన నందిగామ వద్ద బుడమేరు వాగులో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుక తరలిస్తున్న ఒక్క ట్రాక్టర్ ను కూడా సీజ్ చేయకపోవడం విశేషం.

ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంప్ చేసి లారీల లో తరలిస్తున్న వైనం: చిన నందిగామలో బుడమేరు వాగు నుంచి ట్రాక్టర్ల ద్వారా రహస్య ప్రదేశంలో ఇసుక డంపు చేసి లారీలలో తరలిస్తు న్నట్లు తెలిసింది.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని చిన నందిగామ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికులపై అధికార పార్టీ నేతల వేధింపులు ఆపాలి - సి ఐ టి యు

మైలవరం,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం కార్మికురాలిని తొలగించాలని గత రెండు నెలలుగా అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు ఒత్తిడి తెస్తూ ఫోన్ల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సిఐటియు మండల కార్యదర్శి సి హెచ్. సుధాకర్ అన్నారు.ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం ఉదయం11గంటల సమయంలో కొందరు అధికార పార్టీ నేతలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దగ్గరికి వెళ్లి బెదిరిస్తూ తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించాలని ఒత్తిడి చేశారని సుధాకర్ తెలిపారు.ఈ విషయంపై సిఐటియు యూనియన్ గా అనేకమార్లు అధికార పార్టీ నాయకుల తో మాట్లాడటం జరిగిందన్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులను వేదిం చొద్దనీ, రాజకీయాలు ముడి పెట్టవద్దని,బాలికలు ఉన్నత పాఠశాల లోకి పదేపదే అధికార పార్టీకి చెందిన నేతలు వెళ్ళటం సరికాదని చెప్పినా వినకుండా పదేపదే వేధిస్తూ ఇబ్బందు లకు గురిచేస్తున్నారని అన్నారు.ఇది దారుణమైన చర్య అనీ,సిఐటియు గా తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని సుధాకర్ కోరారు.జిల్లా కలెక్టర్, డీఈఓ కూడా స్పందించాలనీ, మనస్థాపానికి గురైతున్న మధ్యాహ్న భోజన కార్మికుల వెతలు ,వారి సమస్య లను పరిష్కరిం చాలని కోరుతున్నామని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులని కూడగట్టి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కార్యదర్శి వరలక్ష్మి, బాధితురా లు వెంకటరత్నం,తదితర కార్మికులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు కేటాయింపు

కాకినాడ, అక్టోబరు 14 (వార్తాప్రభ) : కాకినాడ జిల్లాలో ఉన్న 155 మద్యం దుకాణాలను సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీసి గెలుపొందిన వారికి పాటదారుల ఆధ్వర్యంలో అప్పగించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆధ్వర్యంలో వీటిని డ్రాలో గెలుపొందిన వారికి అప్పగించారు మొత్తం 155 దుకాణాలకు గాను 3332 దరఖాస్తులు రాగా వారిలో డ్రా నిర్వహించి విజేతలకు దుకాణాలను అందించారు. డ్రాలో సొంతం చేసుకున్న వారిని కాకుండా మరో ఇద్దరిని డ్రా ద్వారా తీశారు. మొదటి వారు గెలుపొందినా వారు సకాలంలో నగదు చెల్లించని కారణం వంటి ఏమైనా వైదొలిగితే మిగిలిన ఇరువురిలో ఒకరికి అవకాశాన్ని వచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఇంకా ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, డిఆర్ఓ డాక్టర్ బి తిప్పే నాయక్, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, ఎక్సైజ్ శాఖ ఏసి వీ రేణుక, డిసీ వై చైతన్య మురళి, ఎక్సైజ్ సూపర్నెంట్ ఎం కృష్ణకుమారి తదితర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. మద్యం దుకాణాల కేటాయింపు సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం సందడిగా నిలిచింది.

కృష్ణ జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ని వారి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అటవీ శాఖ అధికారి పి సునీత

-మచిలీపట్నం,అక్టోబరు 14 (వార్తాప్రభ) :

సీసీ రోడ్ల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కాగిత

కృత్తివెన్ను,అక్టోబరు 14 (వార్తాప్రభ) : పెడన నియోజవర్గం పరిధిలోని కృత్తివె న్ను మండలంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీల ఆదేశాల మేరకు ఎంజీఎన్ఆర్ఎస్ నిధు ల ద్వారా పల్లె పండుగ కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లం గ్రామపం చాయతీ మరియు నిడమర్రు గ్రామపంచాయతీలలో సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు... మాట్లం గ్రామంలో 31 లక్ష 90 వేలు రూపాయలతోనూ నిడమర్రు గ్రామ పంచాయతీలో 45 లక్షల రూపాయలతోనూ సిసి రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది...ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నియోజవర్గ సమన్వయకర్త పంచికల సురేష్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఒడుగు తులసి రావు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య మాట్లం గ్రామ సర్పంచ్ తిరుమాని పాండురంగారావు , నిడమర్రు గ్రామ సర్పంచ్ బంగారాజు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అత్యంత వైభవంగా ప్రారంభమైన పల్లె పండుగ

కంచికచర్ల,అక్టోబరు 14 (వార్తాప్రభ) : పల్లెలను ప్రగతి బాట పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని కంచికచర్ల పట్టణ పరిధిలో గల పలు వార్డు నందు ఎన్ఆర్ఈజీఎస్, మరియుపంచాయతీ 22 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన 33 సీసీ రోడ్ల మరియు ఎన్ఆర్ఈజీఎస్ కోటి రూపాయల నిధులతో పట్టణ పరిధిలోనిపలు వార్డుల నందు డ్రైనేజ్ సిసి రోడ్లు నూతన నిర్మాణాలకుఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో పాటు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి ఎన్డీఏ జనసేన నాయకులతో కలిసి శంకుస్థాపనలు సోమవారం గావించారు. ఈ సందర్భం గా నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దోచుకోవటం దాచుకోవటం తప్ప గ్రామాలతోపాటుప్రజల అభివృద్ధిని పట్టించుకున్న నాధుడు లేడని ఎద్దేవా చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారులు రాగానే మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామాలను సహకారం చేసుకునేందుకు నడుంబిగించారన్నారు. రాష్ట్ర ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నందిగామ నియోజకవర్గానికి ఎన్ఆర్ఈజీఎస్ క్రింద20 కోట్లు రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందులో ఒక కంచికచర్ల పట్టణానికే పలు వార్డులను అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిసి రోడ్లు డ్రైనేజ్ నూతననిర్మాణాలు చేపట్టేందుకుకోటి రూపాయలు ప్రభుత్వనిధులు కేటాయించారని ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించడమే పల్లె పండుగ ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో ప్రతి పల్లె ప్రగతి పాట పట్టించేందుకు అన్ని విధాల చేయూత నిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే సౌమ్య కృతజ్ఞతలును తెలిపారు. నందిగామ నియోజకవర్గ జనసేన కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రూ, 4.500 కోట్లతో చేపట్టే 30 వేల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నట్లు అలాగే ఈ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా3 వేల కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్లు 500 కిలోమీటర్ల తారు రోడ్లు 25వేల గోకులాలు పదివేల వాన నీటి సంరక్షణ కందకాలనుపల్లె పండుగ వారోత్సవాల్లో గ్రామాల అభివృద్ధికి నేడు తొలి అడుగుకు సహకరించి నిధులను మంజూరుచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు రమాదేవి తెలియజేశారు. భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను జనసేన నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవిని స్థానిక నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతలు పలికారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సర్పంచ్ వేల్పులు సునీత శ్రీనివాసరావు మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ నన్నప నేని నరసింహారావు జనసేన నాయకులు నాయిని సతీష్ దేవి రెడ్డి శ్రీనివాసరావు ఓంకార్ ఎంపీడీవో లక్ష్మి కుమారి, సిఐ చవాన్ పి ఆర్,డి ఈ ఎం శ్రీనివాస్, పి ఆర్ ఏ ఈ రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రమాదేవి మండల సమైక్య అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ ఏపిఎం శ్రీనివాస్ పలువురు ఎంపీటీసీ, వార్డు సభ్యులతోపాటు సీసీలు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి

● వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : వచ్చే ఏడాది జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సూచించారు. కొత్త వారితో పాటు పాతవారు కూడా నమోదు చేసుకోవాలని.. సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్, ఫోటో, ఆధార్ కార్డుతో ఫారం-18 ద్వారా ఆన్ లైన్లో సులభంగా ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే పట్టభద్రుల సౌకర్యార్థం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో ఓ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు మల్లాది విష్ణు ఓ ప్రకటనలో తెలిపారు. ఫోన్ నెంబర్ 8919826398 ను కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. కనుక పట్టభద్రులు ఏఒక్కరూ మిగిలిపోకుండా.. షెడ్యూల్‌లోగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విద్యావంతులు చైతన్యవంతంగా వ్యవహరించి తమ ప్రతినిధులను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ప్రశాంతంగా ముగిసిన పదవ రోజు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు

విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఉపాధ్యాయ అర్హత పరీక్షలలో భాగంగా పదవ రోజు సోమవారం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు విభాగంలో ఉదయం జనరల్ అభ్యర్థులకు, మధ్యాహ్నం పేపర్ 2 ఏ మాథ్స్ %డ% సైన్స్ అభ్యర్థులకు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలలో మొత్తం 21203 మందికి గాను 17937 మంది అభ్యర్థులు అనగా 84.59 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 24 సెంటర్లలో జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల అర్హత పరీక్షకు 5460 మందికి గాను 4830 మంది అనగా 88.46 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం 61 సెంటర్లలో పేపర్ 2 ఏ.మాథ్స్ & సైన్స్ అభ్యర్థుల ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు 15743 మందికి గాను13107 మంది అనగా 83.29 శాతం మంది హాజరయ్యారు. పదవ రోజు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లు మరియు ప్రాథమిక కీ 15-10-2024 నుండి వెబ్సైటులో అందుబాటులో ఉంటాయి . ప్రాథమిక కీ పై అభ్యర్థుల నుండి అభ్యంతరాలను 18-10-2024 వరకు టెట్ వెబ్సైటు (https://aptet.apcfss.in) ద్వారా మాత్రమే స్వీకరిస్తారని ఏపీ టెట్ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు

యూనివర్సిటీ లలో పనిచేసే సిబ్బంది ని రెగ్యులర్ చేయాలి..

● యూనివర్సిటీ లలో ఉన్న బ్యాక్ లాక్ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి.
● ఉన్నత విద్యా మండలి చైర్మన్ పోస్ట్ ను బీసీ లకు కేటాయించాలి.
● మానవవనరుల శాఖ మంత్రి కి డా. పోతుల నాగరాజు విన్నపం..

అనంతపురం,అక్టోబరు 14 (వార్తాప్రభ) : రాష్ట్రంలో గత 15 సంవత్సరాల నుండి వివిధ హోదా లలో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేసి వారిని ఆదుకోవాలని రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కి రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఎందుకంటె వీరికి ఎలాంటి ఉద్యోగ బద్రత లేకుండా అరకొర వేతనాలతో ఉన్నత విద్యను అభ్యశించి టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలలో తాత్కాలిక సిబ్బంది గాను, ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులు గాను, కాంట్రాక్ట్ సిబ్బంది గాను, టైం స్కేల్ ఉద్యోగుల గాను, అవర్ బేస్ సిబ్బంది గాను, టీచింగ్ అసిస్టెంట్ గాను పని చేస్తున్నారు. వీరు అందరు వారు చేస్తున్న ఉద్యోగాలకు అర్హతలు ఉన్న వారే. కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు యూనివర్సిటీ లలో రెగ్యులర్ నియామకాలు చేపట్టక పోవడం వలన ఇలాంటి పరిస్థితి వచ్చింది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ సిబ్బంది ని నియమించడం కోసం చర్యలు చేపట్టు తున్న ట్లు రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీ లలో చర్చ జరుగు తున్న నేపథ్యంలో, గత 15 సంవత్సరాలనుండి పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేసి మిగిలిన పోస్ట్ లను భర్తీ చేయడానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఎస్.సి.,ఎస్.టి., బి.సి.బ్యాక్ లాక్ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలని, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ను బలహీన వర్గాల కు చెందిన వారిని నియమించాలని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి విన్నపం చేయడం జరుగుతున్నదన్నారు.

జగన్మాత కరుణించమ్మ

కంకిపాడు,అక్టోబరు 14 (వార్తాప్రభ) : మండల కేంద్రమైన కంకిపాడు పరిసర గ్రామాలలో జగన్మాత రక్షమాం, పాహిమాం కరుణించమ్మ అంటూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి ఆదివారం ఆఖరి రోజు ముగిశాయి. కంకిపాడు గంగా పార్వతి సమిత రామలింగేశ్వర స్వామి ఆలయంలో, ఉప్పులూరు బీసీ కాలనీ భవనారాయణ ఋషి గుడి వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి నవరాత్రులు అత్యంత వైభవంగా చేసి ఆఖరి రోజు కలిశ ప్రదక్షణ, జమ్మి ఉత్సవం నిర్వహించి విగ్రహాలను మేళ తాళాలతో వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. భవానీ దీక్ష దారులు దీపార్చన నిర్వహించి అన్న సమారాధన చేశారు. మద్దూరులో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించి అమ్మవారి ఊరేగింపులో మాజీ జడ్పిటిసి సభ్యులు గొంది శివరామకృష్ణ, ఎమ్మెల్యే తనయుడు బోడె వెంకటరామ్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఐటీ, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ పాలసీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఐటీ, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ పాలసీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన పాలసీపై ముఖ్యమంత్రికి వివరించారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాలసీలు, ఆయా రంగాల్లో ఉన్న నిపుణులతో చర్చించి కొత్త పాలసీలు రూపొందించినట్లు వివరించారు. ఎలక్ట్రానిక్స్ పాలసీపై చర్చించిన ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే క్యాబినెట్ లో ఎలక్ట్రానిక్ పాలసీని తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఐటీ పాలసీ, డ్రోన్ పాలసీపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. వీటిని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. ఈనెల 22, 23వ తేదీల్లో తలపెట్టిన అమరావతి డ్రోన్ సమ్మిట్ పై అధికారులు ము-ఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. కేంద్ర సివిల్ ఏవియేషన్ శాఖ భాగస్వామ్యంతో ఎపి డ్రోన్ కార్పొరేషన్ ఈ సమ్మిట్ ను నిర్వహిస్తోంది.

ఉంగుటూరు మండలం, వెంకట్రామపురం గ్రామానికి చెందిన వేణు అనే వ్యక్తి (24) రాత్రి 9:00 గంటలు ప్రాంతాము లో రోడ్డు ప్రమాదం జరిగింది. తక్షణమే తెలుసుకున్న వల్లభనేని వంశీ అడుగుజాడల్లో నడుస్తున్న నందమూరు ఆర్కే యువసేన తరుపున పదివేల ఆర్థిక సహాయం అందజేశారు.

-గన్నవరం,అక్టోబరు 14 (వార్తాప్రభ) :

బిజేపీ ఎస్సీ మోర్చా గుడివాడ అధ్యక్షుడిగా దేవరపల్లి చిన్న..

● నియామక పత్రాన్ని అందజేసిన గుడివాడ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్..

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : భారతీయ జనతా పార్టీ గుడివాడ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షునిగా దేవరపల్లి వెంకటేష్ (చిన్న) ఎన్నిక య్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేసిన పట్టణ బీజేపీ అధ్యక్షులు యర్రపోతు అర్జున్ మాట్లా డుతూ యువకుడు ఉత్సాహవంతుడు అయినా చిన్నా., బిజెపిని గుడివాడలో బలపరచడంలో తన వంతు కృషిచేసి మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తామందరం కోరుకుంటున్నామని తెలిపారు ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తొందరలో ఎస్సీ మోర్చా కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని తనకు ఈ బాధ్యతను అప్పగించిన పట్టణ అధ్యక్షులకు మరియు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మరియు కార్యకర్తలు చిన్నాని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శివాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపోతు మురళి, ఉపాధ్యక్షులు చింతపల్లి రాంబాబు, నందివాడ మండలం ఉపాధ్యక్షులు సంగటి త్రినాథ్, ప్రేమ్ కుమార్, వనతం వరప్రసాద్, నాగరాజు, కైలావేణు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి "శాంతి కళ్యాణం"

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : అవనిగడ్డ మం।। పులిగడ్డలోని శ్రీ అలివేలుమంగా రాజ్యలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి శాంతి కళ్యాణ మహోత్సవం అంగరం గ వైభవంగా నిర్వహించారు. శ్రవణ నక్షత్రం పురస్కరించుకొని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాంతి కల్యాణ మహోత్సవానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ లు విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అలాగే ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కుమారుడు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ -సాయి సుప్రియ దంపతులచే వేద పండితులు స్వామివారి కళ్యాణం జరిపించారు. దేవదాయ శాఖ ఈవో యార్లగడ్డ శ్రీనివాసు పర్యవేక్షణలో, ఆలయ ప్రధాన అర్చకులు అగ్నిహోత్రం ధన్వంతరాచారి నేతృత్వంలో ఆలయ అర్చకులు వికసన, రుత్వికులు కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి మండలి శివప్రసాద్, కూటమి నాయకులు మండలి శేషు, మండలి బలరాం, చెన్ను బాబూరావు, గుంటూరు వినయ్, చెన్ను గాంధీ, శివాజీ, యలవర్తి ఆది, మండలి భావన్నారాయణ, అద్దంకి బుల్లబ్బాయ్, నాగిడి రాంబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ వెలమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ గౌర్రిపాటి బుచ్చి అప్పారావు జయంతి..

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్వాతంత్ర సమర యోధుడు, కొప్పుల వెలమ కుల దైవం మాజీ ఉమ్మడి విశాఖ జిల్లా చైర్మన్, శాసన సభ్యుడు, క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీ, తెన్నేటి తో కలిసి జైలు జీవితం అనుభవించిన సర్దార్ గౌర్రిపాటి బుచ్చి అప్పారావు 111 వ జయంతి వేడుకలు స్థానిక వెలమ సంక్షేమ సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉపాధ్యక్షుడు యండ్రపు రవీంద్రనాథ్ మాట్లాడుతూ బుచ్చి అప్పారావు ఆశయ సాధనవలనే తాటిపూడి రిజర్వాయర్ నిర్మించడం జరిగిందని, ఈ రిజర్వాయర్ వల్ల నేడు విశాఖ విజయనగరం శ్రీకాకుళం జిల్లాలకు సాగునీరు త్రాగునీరు అందుతుందని, స్వాతంత్ర సంగ్రామం లో గాంధీ, నెహ్రూ వంటి నాయకులతో కలిపి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొని చిరస్మరణీయుడుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘ నాయకులు వర్రే శ్రీనివాసరావు, గేదెల రమేష్, వంగపండు బ్రహ్మాజీ, వంగపండు బాబు, మూడేడ్ల శ్రీధర్, కందిపల్లి దుర్గారావు, రెడ్డి శ్రీనివా సరావు, కందిపల్లి సూర్యనారాయణ, తాన్న శరత్, యాండ్రపు కళ్యాణ్, బూరాడ మధుసూదన్ రావు, వెన్నెల రమణ, యామిల్లి రామారావు, బంకురు జగన్, యాండ్రపు హరి, మర్రాపు శంకర్ పాటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన బి. శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు.. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు యోగ మిత్ర శ్రీనివాస్, కొత్త సుబ్బారావు, సయ్యద్ గఫార్ లతో పాటు అసోసియేషన్ ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :

విజయదశమి పురస్కరించుకుని కుదరవల్లి గ్రామంలో గల చిన్న రామాలయంలో రాములవారికి సీతాదేవికి లక్ష్మణ స్వామికి ఆంజనేయ స్వామి వారికీ వంజరపు రాంబాబు -పూర్ణ కుమారి దంపతులు లక్ష రూపాయలు విలువ గల వెండి కిరీటాలను రాములవారికి సీతాదేవికి లక్ష్మణ స్వామికి ఆంజనేయ స్వామికి సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మసిముక్కు వేణు గోపాల్‌రావు.. రాంబాబు దంపతులకు వారి కుటుంబ సభ్యులకు రాములవారి సీతాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి ఆయురారోగ్యాలు సిరిసంపదలు ప్రసాదించాలని రాములవారిని కోరుచూ రాంబాబు గారి దంపతుల్ని సన్మానించారు.

-గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :

గుల్లలమోదకు క్షిపణి పరీక్షా కేంద్రం మంజూరు ఆనందదాయకం : ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరంలో నూతన క్షిపణి కేంద్రం ఏర్పాటుకు కేంద్ర రక్షణ వ్యవహారాల కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆనంద దాయకమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ క్షిపణి పరీక్షలకు అత్యంత అనుకూలమైన ప్రదేశంగా నాగాయలంక మండలం గుల్లలమోద ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం శాటిలైట్ ద్వారా ఎంపిక చేయగా గత ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో భూములు కేటాయించారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రహరీ నిర్మించి పర్యావరణ అనుమతులు సాధించారన్నారు. గత ప్రభుత్వంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ శంకుస్థాపనకు వస్తారని హెలిపాడ్ సిద్ధం చేసినప్పటికీ గత ప్రభుత్వం సహకారం లేకపోవడంతో పనులు ముందుకు సాగలేదన్నారు. తాజాగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారాలు అందించడంతో ఈ క్షిపణి కేంద్రం సాకారం అయినట్లు తెలిపారు. నాటి డీ.ఆర్.డీ.ఓ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి ఈ క్షిపణి కేంద్రం మంజూరు నాటి నుంచి నేటి వరకు తన సంపూర్ణ సహాయ సహకారాలు అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈరోజు పర్వదినం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారధ్యంలోని హై లెవల్ సెక్యూరిటీ కమిటీ నిర్ణయం తీసుకొని గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం మంజూరు చేయటం ద్వారా అవనిగడ్డ నియోజకవర్గానికి మహత్తర ప్రాజెక్టు ఇచ్చిందన్నారు. ఈ కేంద్రం మంజూరులో ప్రధాన కారకులు సతీష్ రెడ్డి అని ప్రశంసించారు. తమ నియోజకవర్గంలో రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల నిధులు ఇచ్చే ప్రాజెక్టు మంజూరు చేసిన దేశ ప్రధాని నరేంద్రమోడీకి బుద్ధప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని సెక్యూరిటీ కమిటీ కౌన్సిల్ ఈ గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రానికి ఆమోదం తెలిపినట్లు చెప్పారు. క్షిపణి పరీక్షలకు అనువైన భూ పరిసరాలు, అనుకూల వాతావరణం గుల్లలమోదలో ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. అనేక ప్రయత్నాల మేరకు అనేక డిజైన్లు, వనరులు పరిశీలించి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ విస్తృతంగా చర్చించి ఈ క్షిపణి పరీక్ష కేంద్రానికి అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్షిపణి పరీక్ష కేంద్రం గుల్లలమోదులో ఏర్పాటు చేయడం ద్వారా అవనిగడ్డ నియోజకవర్గంతో పాటు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. దీంతోపాటు ఆ కేంద్రానికి అనుబంధంగా ఉండే ల్యాబ్స్, ఇంటర్నేషనల్ సెంటర్లు, సప్లై పరిశ్రమలు ఏర్పడి సెకండరీ ఎంప్లాయిమెంట్ అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయన్నారు. ఈ కేంద్రాన్ని మంజూరు చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి, దేశ రక్షణ శాఖ మంత్రికి ఆయన ధన్యవాదములు తెలిపారు. త్వరితగతిన ఈ కేంద్రం గుల్లలమోదలో ఏర్పడి దేశానికి మరిన్ని క్షిపణులు అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

"సృజనా"త్మకమైన ఆలోచనలు రాజశేఖర్

అదేశాలు తో విజయవంతమైన దసరా ఉత్సవాలు..

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టిన చర్యల వల్ల ప్రముఖుల దర్శనాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా సత్వరమే దర్శనం చేసుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల కారణంగా నగరంలోని పౌరులకు సాధారణంగా కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు చేపట్టిన చర్యలు కూడా ఉత్సవాల విజయవంతానికి ఒక ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. ముఖ్యంగా ప్రతి ఏటా పోలీసు శాఖలోని కొందరు అధికారులు యానిఫాం దుస్తులతో దర్శనాల పేరిట చూపిన అత్యుత్సాహం ఈసారి కనిపించదని ఉత్సవాల నిర్వహణకు ముందే ఏర్పాటుచేసిన వివిధ శాఖల సమన్వయ సమావేశంలో ఇచ్చిన మాట ప్రకారం కట్టడి చేశారు.

రిటైల్ ఫైర్ క్రాకర్స్ షాపులకు ఈనెల 19 లోపు దరఖాస్తు చేసుకోవాలి..

● రిటైల్ ఫైర్ క్రాకర్స్ అసోసియేషన్, గుడివాడ..

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : రాబోవు దీపావళి పండుగ సందర్భంగా గుడివాడ పట్టణంలో రిటైల్ ఫైర్ క్రాకర్స్ దుకాణం ఏర్పాటు చేయదలచిన వారు టెంపరరీ లైసెన్స్ కోసం ఈనెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ది గుడివాడ రిటైల్ ఫైర్ క్రాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి మహేష్ తెలియచేశారు. స్థానిక శ్రీనివాస్ సెంటర్లోని అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ సమావేశాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. దుకాణం ఏర్పాటు చేయదలచిన తాత్కాలిక లైసెన్స్ కోసం 19వ తేదీ లోపు అసోసియేషన్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని లేదా 98497 73799, 93909 62308 నెంబర్లకు సంప్రదించాలని మహేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి దిలీప్ ఖన్నా, కోశాధికారి పాలంచు భాస్కరరావు, గౌరవ సలహాదారు తుమ్మలపల్లి బాబు మాస్టర్, సిటికేబుల్ శ్యామ్, సభ్యులు పులి మణికుమార్, సురేష్, రాంమోహన్, పులవర్తి సునావ్, సుష్, బచ్చు చంద్రశేఖర్, దారపురెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విఘ్నేశ్వరుని దేవస్థానం హుండీలు లెక్కింపు..

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానములో సుమారు రెండు నెలలకు గాని వచ్చిన హుండీలు రు. 3,75,515/- లు ఆదాయం వచ్చినట్లు ఈ.వో. యార్లగడ్డ వాసు ఒక ప్రకటనలో తెలియజే శారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారులు, ఉత్సవ కమిటీ మరియు సాంప్రదాయ దుస్తులు ధరించిన భక్తుల సమక్షంలో లెక్కించినట్లు వాసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ గుడివాడ డివిజనల్ ఇన్స్పెక్టర్ వి. సుధాకర్, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ సాయిన రాజేష్, ఈ.వో. యార్లగడ్డ వాసు మరియు ధర్మకర్తలు శలంకాయల లీలా కుమారి, లోయ వాసు, వికృతి పోతు రాజు, పంచుమర్తి శ్రీనివాసరావు, ఎరికపాటి సుశీల, వీరమాచినేని శైలజ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బుడమేరు ముంపు బాధితులకు.. తుమ్మల గోపిచంద్ నిత్యావసర వస్తువులు

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : నియోజక వర్గ పరిధిలోని నందివాడ మండలం చెదుర్తిపాడు గ్రామము నందు బుడమేరు వరద ముంపు బాధితులకు శుక్రవారం ప్రముఖ బిల్డర్ తుమ్మల గోపిచంద్ సహకారంతో గ్రామ ప్రెసిడెంట్ బోల్ల వేణుగోపాలరావు మరియు గ్రామ పెద్దల సమక్షములో గ్రామం లోని 170 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చెదుర్తిపాడు గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు యావత్తూ అందరూ తుమ్మల గోపిచంద్‌కి అభినందనలు తెలియజేశారు.

అధికారులూ అప్రమత్తంగా ఉండాలండి..

● భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికారులతో కమిషనర్ భావన సమావేశం

కాకినాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : రాష్ట్రంలో తుపాను ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుసున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మున్సి పల్ శాఖ మంత్రి పొంగూరు నారా యణ అధికారు లను ఆదేశించారు.తుపాను నేపథ్య ంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి మున్సిపల్ కమిష నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు.పలు సూచనలు చేశారు. అల్పపీడన ప్రభావంతో ఈనెల 14వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కాకినాడ జిల్లాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో కాకినాడ నగర పరిధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నగరపాలక సంస్థ కమిషనర్ భావన, ఇంజినీరింగ్,తదితర విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. నగరంలోని లోతట్టు ప్రాంతాలపై దృష్టిసారించాలని సూచించారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు.అవసరమైతే వారిని పునరావాస కేంద్రాలకు,సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వెల్లడించారు.వర్షం నీరు బయటకు పోయే మార్గాలను పూర్తిగా శుభ్రం చేసి.. నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, తాగునీరు,పాలు సరఫరా చేయాలని సూచించారు.వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీటి సరఫరాకు ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వరద నీటిని తొలగించడానికి సహాయక చర్యల కోసం జేసీబీలు,ట్రాక్టర్లను సిద్ధం చేసుకోవాలని కమిషనర్ భావన తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ విభాగాధిపతులు , ప్రత్యేక అధికారులు , వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

విస్సన్నపేట, అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక మండలలో తాతకుంట్ల మిట్టగూడెం గ్రామంలో బతుకమ్మ గొంతెమ్మ పండుగ సంబరాల లో భాగంగా గత 35 సంవత్సరాల నుండి నిర్విరామంగా అనేక సాంఘిక,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మిట్టగూడెం అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రెండు రాష్ట్రాల పరిధిలో కబడ్డీ చెడుగుడు వాలీబాల్ మొదలగు టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు.ఈ సంవత్సరం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు మొదటి బహుమతి 30,000వేల రూపాయలు, రెండవ బహుమతిగా 20,000 వేల రూపాయలు,మూడవ బహుమతిగా 15,000 వేల రూపాయలు, నాలుగవ బహుమతిగా 10 వేల రూపాయలు, ఐదవ బహుమతిగా 5000 రూపాయలు ఆరవ బహుమతిగా 3000 రూపాయలను అందించటం ఇవ్వటం జరిగింది. మొదటి బహుమతి గెలుచుకున్న తాతకుంట్ల టీం హైదరాబాద్ వారికి సాలి.నాగరాజు 30 వేల రూపాయల నగదు బహుమతి, రెండవ స్థానంలో ప్రకాశం జిల్లా టీం 20వేల రూపాయలు నగదు బహుమతిని కనపర్తి.మురళీకృష్ణ, మూడవ స్థానంలో చింతలపూడి టీం విజయం సాధించగా బహుమతి అనుమోలుశివ బాజీ పదివేల రూపాయలు నగదు బహుమతి, నాలుగవ స్థానంలో తిరువూరు టీం యన్.టి వెంకటేశ్వరరావు,సూరి రెడ్డి, వల్లభనేని గిరి, రాము నందమూరి వెంకటేశ్వరరావు,చిత్తపూరు టీం కి ఐదవ బహుమతి పొడేటి అప్పారావు, బేతపూడిసహదేవ్, వీరమాచినేని.నాని,సిద్ధార్థ హాస్పిటల్ డాక్టర్ బాబు, పంతగాని వీరకోటి ముంగా జయరాజు కొక్కెరగడ్డ ఆకాష్,వడ్డమూడి రాధాకృష్ణ, ఆరవ స్థానంలో ఆగిరిపల్లి టీం కైవసం చేసుకోవడంతో మేడా రాజశేఖర్ బహుమతి అందించడం జరిగింది, ఈ కార్యక్రమాలన్నీ గ్రామస్తులు అంత ఏకతాటిపై నిలబడి ఐక్యతకు చిహ్నంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చక్కని కార్యాచరణతో నిర్వహించటం కార్యక్రమాలను తిలకించటానికి చుట్టుపక్కల మండలాల నుండి వేల సంఖ్యలో ఆటల ప్రియులు రావటం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు అని సర్వత్రా అనుకుంటున్నారు.

ప్రజలకు మెరుగైన పాలన అందించడమే.. లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది : మాజీ ఎమ్మెల్యే రావి

● నందివాడ మండలంలో పల్లె పండుగలో పాల్గొన్న కూటమి నేతలు.. ● రూ.1.40 కోట్ల నిధుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే రావి..

గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ప్రజలకు మెరుగైన పాలన అందించి.. వారికి మంచి చేసేందుకే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. నందివాడ మండలంలో జరిగిన పల్లె పండగ కార్యక్రమంలో కూటమినేతలు.. అధికారులతో కలిసి రావి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 30.25లక్షల నిధులతో నందివాడలో గ్రామంలో రూ. 40లక్షలతో, తుమ్మలపల్లిలో రూ. 45.01 లక్షల నిధులతో, లక్ష్మీ నరసింహపురం గ్రామంలో రూ. 25 లక్షల నిధులతో కుదరవల్లి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ (నాని) లు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ బి.జె.పి కన్వీనర్ దావులూరు సురేంద్రబాబు, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చాట్రగడ్డ రవి, యలమంచిలి సతీష్, ఎంపీపీ పెయ్యల అదాం, ఎంపిడిఓ మల్లీశ్వరి, తాసిల్దార్ రఘురాం రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ రవికుమార్, ఏ.ఈ. సూరిబాబు, సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ మరియు కుదరవల్లి గ్రామపార్టీ అధ్యక్షుడు మసిముక్కు వేణుగోపాల్‌రావు, నందివాడ గ్రామ టిడిపి నాయకులు నంబూరి రాకేష్, కొల్లి సుధాకర్, రావూరి ఏడుకొండలు, రాయపాటి రమేష్, వీర్ల శివ, నెరుసు నాగరాజు, తుమ్మలపల్లి గ్రామ టిడిపి నాయకులు ఎరికపాటి రత్నప్రసాద్, సాదం సాంబయ్య, చినబాబు, గద్దె సురేష్ లక్ష్మీ నరసింహపురం టిడిపి నాయకులు సింగవరపు బాబురావు, సుంకర శ్రీను, పి.లక్ష్మీ ప్రసాద్, మాధవ, సింహాద్రి, నాగరాజు, శ్రీనివాసు, పెద్దిరాజు, వినయ్, దాలయ్య మరియు కుదరవల్లి గ్రామ టిడిపి నాయకులు గుజ్జుల మోజేష్, అండాలయ్య, మావులూరి జాను, గంగుల సత్తిబాబు, కలగంటి కమలాకర్ మరియు పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ విజయవాడ 8వ అదనపు జిల్లా కోర్టులో

M.V.O.P. No. 184/2020

Between :-
1. Kodali Vijaya Kumari
2. Kodali Venkatesh Babu
... Petitioners

And
1. Periki Tirumala
2. Malabanti Sumalatha
3. United India Insurance Company Limited
... Respondents

రెండవ ప్రతివాది :
Malabanti Suma Latha,
W/o. Siva Naga Malleswara Rao,
Hindu, Aged About 40 Years,
House Wife, Residing at D.No. 3-4,
Billlapadu, Gudiwada, Krishna District.
(Owner of the Crime Vehicle Bearing Registered No. AP 16TD 7264)

పై నెంబర్‌లో 2వ ప్రతివాది **dి. 25-10-2024** తేదిన ఉదయం **10-30** గంటలకు పై కోర్టులో హాజరై తమ అక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో వరోక్షముగా తీర్మానించెదరు.

వాయిదా : 25-10-2024

ఇట్లు
తుమ్మల వెంకట దాస్
పిటీషనర్ తరుపున న్యాయవాది
విజయవాడ.
సెల్ : 9494141919
14-10-2024

In the Court of the XIIIth Addl. District Judge At Vijayawada

M.V.O.P. No. 467/2022

Between :-
Vijaya Sankara Raju ... Petitioner
And
Barthala Vamsi And Others
... Respondents

To
R-1 : Barthala Vamsi,
S/o. Pitcheswara Rao,
Motor Cycle Rider, R/o. 23-35-8/A/11,
Adi Seshagiri Rao Street,
Satyanarayana Puram, Vijayawada,
Krishna Dt.
R-2 : Boppa Chaitanya Veer,
S/o. Venkata Ratna Prasad,
Motor Cycle Owner, R/o. 23-35-8/A/11,
Adi Seshagiri Rao Street,
Satyanarayana Puram, Vijayawada,
Krishna Dt.

పై నెంబరు గల పిటీషను పిటీషనరుకు రోడ్డు ప్రమాదంలో తగిలిన గాయములకు నష్టపరిహారం కోరుతూ దాఖలు చేయగా, నదరు 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్మ వారి ఎదుట dి. **16-10-2024** ఉదయం గం. **10-30** ని.లకు వాయిదా అయి వున్నది. కావున మీరు ప్రత్యక్షముగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల వరోక్షంగా తీర్మానింపబడును.

(By Court Order)
I. మురళీ కృష్ణధర్, M.A., LL.M.,
న్యాయవాది
విజయవాడ. సెల్ : 9246474096
14-10-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188